సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 199 | వెల : 4 | ఆదివారం 06 జూలై 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12





## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో

# కఠిన శిక్షలు

●సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు ●లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు ●పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం ●లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై5:** చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి

మిగతావి 2లో

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ☛ఏ దేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- ☛కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ, జూలై 05:** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజ నాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టిం చుకోక పోవడం వల్ల

మిగతావి 2లో

# ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

- పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,జూలై 05:**


ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గు తా రని.. తన మాటలు నమ్మ కపోతే రా సిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య

మిగతావి 2లో

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన

# రామచంద్రరావు

- ☛గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- ☛బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- ☛మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూలై5:** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమా లతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం

మిగతావి 2లో



2లో

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్



2లో

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ☛అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ☛ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి



**హైదరాబాద్,జూలై5:** అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహి ంచారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపార వేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే

మిగతావి 2లో



# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

- మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

**హైదరాబాద్,జూలై5:** కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో

మిగతావి 2లో

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా

# సిద్ధమే...

☛సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా ☛ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం ☛ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు ☛మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



2లో

## స్టాంప్ సవరణ చట్టం కోసం

# కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూలై5:** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించ కుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలను కుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయిం చినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్



**హైదరాబాద్,జూలై5:** మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్



**వరంగల్,జూలై5:** మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రిను హెచ్చ రిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

(మొదటి పేజీ తరువాయి)

ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుం డటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు.

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)

నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## ఎన్‌డిఏకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్‌స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎలాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగి వచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే...

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్,జూలై5:** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును



ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణ యించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్దత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్దతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.

# కుర్రి శ్రీను కుటుంబానికి అండగా ఉంటాం : మంత్రి ఉత్తమ్

- భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లల చదువుకు హామీ



**నకిరేకల్, జులై 05 :** హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ సభకు వెళ్లొస్తుండగా కట్టంగూర్ మండలం పామనగుండ్ల గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మఠంపల్లి మండలం చెన్నాయిపాలెంకు చెందిన కుర్రి శ్రీను మృతిచెందిన సంగతి తెలిసిందే. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరును నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ స్థితిగతులను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరం అన్నారు. శ్రీను కుటుంబానికి తక్షణమే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, ఇద్దరు ఆడపిల్లలను ఉన్నతంగా చదివిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల నగదును అందజేశారు. మంత్రితో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప, ప్రజా ప్రతినిధులు గాదగోని కొండయ్య, నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకటేశ్వర్లు, పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, ఉన్నారు.

# బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చనివారు.. పార్టీని వీడినా నష్టం లేదు



**హైదరాబాద్, జూలై 5:** బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు.రాజాసింగ్‌ను వదిలించుకోనున్న బీజేపీ!?పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసన సభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవా లని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు తెలిసింది.పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు 'నమస్తే తెలంగాణ'తో ధ్రువీకరించారు గోషామహల్‌లో కూడా ఉప ఎన్నిక?ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖ రులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తునా ్నయి. పార్టీతోపాటు అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీ హిల్స్‌తోపాటే గోషామ హల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవ కాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవ ర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# ప్రతీ యేటా పెరుగుతున్న పత్తి పంట సాగు విస్తీర్ణం



**మనూరు, జులై 05 :** వర్షాధార పంట పత్తి పంట సాగుపై అత్యధిక రైతులు మొగ్గు చూపుతున్నారు. గ్రామాల శివారుల్లో ప్రతీ యేటా పత్తి పంట విస్తీర్ణం పెరుగుతూనే వస్తుంది. ఇందుకు ప్రధానంగా రైతులకు కూలీల కొరత లేకుండా ఉండడమే ముఖ్య కారణమని రైతులు చెబుతున్నారు. మనూరు మండల పరిధిలోని అత్యధిక గ్రామాల శివారుల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. మంజీరా పరివాహక గ్రామాలు ఎన్జీ హుక్రాన, అతిమ్యాల్, బాదల్‌గావ్, పుల్‌కుర్తి, బెల్లాపూర్, బోరంచ, ముగ్దూంపూర్, రాయిపల్లి, దన్వార్, ఉసిరికెపల్లి తదితర గ్రామాల్లో చెరుకు పంట సాగు ఎక్కువగా ఉన్నపటికి మిగితా గ్రామాల్లో వర్షాధార పంటల సాగు ఎక్కువగా చేస్తుంటారు. ముఖ్యంగా పత్తి పంట పండించేదుకు అనుకూలంగా ఉండడంతో రైతులు మక్కువ చూపుతున్నారు.పంటల సాగు వివరాలు..మనూరు మడల పరిధిలోని 2025-25 సంవత్సరానికిగాను పత్తి పంట 24500 ఎకరాలు, పెసర పంట 1200 ఎకరాలు, మినుములు 500 ఎకరాలు, కందులు 1500 ఎకరాలు, సోయా పంట 300 ఎకరాలు సాగు చేస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఆహార పంటల సాగు కంటే రైతులు వాణిజ్య పంటల సాగుకు మొగ్గు చూపడం గమనార్హం. ఆహార పంటల సాగుకు మొగ్గు చూపకపోవడానికి ప్రధాన కారణం అడవిపందుల బెడద ఒకటి. అయితే పంట కోతకు వచ్చిన సమయంలో వర్షాలు కురవడం మరో ఎత్తుగా మారిందని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. పత్తి పంట తీసే సమయానికి పక్క రాష్ట్రాల నుంచి కూలీలు వస్తుండడంతో కొంత వరకు ఇబ్బందులు లేకుండా పోతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా పత్తి పంటకు గిట్టు బాటు ధర కూడా లభిస్తుండడంతో రైతులు పత్తి పంట పాగుకు మొగు చూపుతున్నారు.ప్రతీ పంట ఆన్‌లైన్‌లో నమోదు : మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహన్‌సాగు చేసిన ప్రతీ పంట ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుంది.ప్రతీ సంవత్సరం మాదిరిగా కాకుండా మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వెల్లి ఏ సర్వే నంబరులో ఏ పంట సాగు చేస్తున్నారని చూసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆన్‌లైన్ నమోదు చేసిన విధంగానే సీసీఐలో పంటల కొనుగోలు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం గ్రామాల్లో ఫార్మర్ రిజిష్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది అది పూర్తి కాగనే పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుంది.

# నాకు గడ్డం ఉండి ఉంటేనా.. పుష్ప డైలాగ్ కొట్టిన ఉద్ధవ్ థాక్రే



**ముంబై:** శివసేన యూబీటీ చీఫ్ ఉద్దవ్ థాక్రే, ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాక్రే ఇవాళ ఓ వేదిక పంచుకున్నారు. 20 ఏళ్ల తర్వాత ఆ ఘటన చోటుచేసుకున్నది. మరాఠీ మహాయుతి ప్రోగ్రామ్ కోసం ఆ ఇద్దరూ ఒక్కటైయ్యారు. హిందీ భాషను మూడవ భాషగా ప్రవేశపెట్టాన్ని థాక్రే సోదరులు వ్యతిరేకించారు. దీంతో మహారాష్ట్ర సర్కారు వెనక్కి తగ్గి.. త్రీ లాంగ్వేజ్ ఫార్ములాను ఉపసంహరించింది. ఈ నేపథ్యంలో మరాఠ సోదరులు ఒకే వేదికపై కలిసి ముచ్చటించారు. ఆ సమయంలో ఉద్దవ్ ఠాక్రే.. పుష్ప ఫిల్మ్ డైలాగ్ కొట్టాడు. పుష్ప సినిమా చూశానని, నాకు కూడా ఆ హీరోలా గడ్డం ఉండి ఉంటే, తగ్గేదేలే డైలాగ్ కొట్టేవాడినన ఉద్ధవ్ తెలిపారు. ఒక్కటి కలిసి ఉండేందుకు ఒక్కటయ్యామని, మరాఠీ భాషను రక్షించేందుకు ఐక్యమైనట్లు తెలిపారు. ఇది ట్రైలర్ మాత్రమే అని, ముందు చాలా ఉందన్నట్లు ఆయన చెప్పారు. బాలాసాహెబ్ థాక్రే చేయలేని పని.. మా ఇద్దర్నీ కలిసి సీఎం ఫడ్నవీస్ చేసినట్లు రాజ్‌థాక్రే తెలిపారు.ఏంటీ త్రీ లాంగ్వేజ్ పాలసీ ?మరాఠ, ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు హిందీ భాషను మూడవ భాషగా తప్పనిసరి చేయనున్నట్లు ఇటీవల మహారాష్ట్ర విద్యాశాఖ ప్రకటించింది. 2020 నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. ఏప్రిల్ 17వ తేదీన దీనిపై అధికార ప్రకటన చేశారు. కానీ, తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చింది. జూన్ 18వ తేదీన ఆ పాలసీ మార్చేశారు. కొత్త రూల్ ప్రకారం హిందీ భాషను డిఫాల్ట్ మూడవ భాషగా ప్రకటించారు. ఒకవేళ క్లాసులో 20 మంది విద్యార్థులు మరో భాషను ఎంచుకుంటే దాన్ని థార్డ్ లాంగ్వేజ్‌గా ప్రకటిస్తారు. జూన్ 24వ తేదీన దీన్ని పరిశీలించేందుకు ఓ రివ్యూ కమిటీ వేశారు. అయితే మహా వికాశ్ అఘాధీ కూటమి నుంచి నిరంతరం నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని రద్దు చేసుకున్నది.

# కేయూ 23వ స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పూర్తి.



**హనుమకొండ చౌరస్తా, జులై 5:** ఈనెల 7న కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం కేయూ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ సమక్షంలో ఆయన విలేకరులతో వివరాలు వెల్లడించారు.స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యఅతిథిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారని వీసీ వివరించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే స్నాతకోత్సవంలో ఆర్ట్స్ ఫాకల్టీలో 60 గోల్డ్ మెడల్స్, 56 పీహెచ్‌డీలు, సైన్స్ ఫాకల్టీలో 161 గోల్డ్ ?మెడల్స్, 96 పీహెచ్‌డీలు, ఫార్మసీ ఫాకల్టీలో 48 గోల్డ్ మెడల్స్, 21 పీహెచ్‌డీలు, కామర్స్? అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫాకల్టీలో 66 గోల్డ్?? మెడల్ లు, 49 పీహెచ్‌డీలు, సోషల్ సైన్సెస్ ఫాకల్టీలో 88 గో??ల్డ్ మెడల్స్, 133 పీహెచ్‌డీలు, ఎడ్యుకేషన్ ఫాకల్టీలో 25 గోల్డ్ మెడల్స్, 18 పీహెచ్‌డీలు, లా ఫాకల్టీలో 72 గోల్డ్ మెడల్స్, 4 పీహెచ్‌డీలు, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫాకల్టీలో 44 గోల్డ్ మెడల్స్, 10 పీహెచ్‌డీలు, ఇలా మొత్తం 564 గోల్డ్ మెడల్స్ , 387 పీహెచ్‌డీలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.అకాడమిక్ సెనెట్ సమావేశంతో స్నాతకోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం గవర్నర్, ముఖ్యఅతిథి, వీసీ, రిజిస్ట్రార్, పూర్వపు ఉపకులపతులు, కంట్రోలర్, డీన్స్, పాలకమండలి సభ్యులు, సెనెట్ సభ్యులతో కలిసి గ్రూప్ ఫొటో తీసుకుంటారని వీసీ చెప్పారు. ఆ తర్వాత సెనెట్ సభ్యుల పొసేషన్ నిర్వహించబడుతుందని, వెంటనే బంగారు పతకాలు, పట్టాల పంపిణీ కార్యక్రమం ఆడిటోరియంలో జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1:15 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమం ముగుస్తుందని, ఈ వేడుకను అన్ని విభాగాల సహకారంతో విజయవంతంగా నిర్వహించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, కార్యక్రమ నిర్వహణ కోసం ఒక స్టీరింగ్ కమిటీతో పాటు మొత్తం 10 సబ్ కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతి కమిటీలో కన్వీనర్, కో కన్వీనర్లతో బాటు 10 మంది సభ్యులు ఉన్నారని, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులతో కలిపి వేసిన ఈ కమిటీలు కష్టపడి స్నాతకోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారని వీసీ తెలిపారు. వివిధ కమిటీలు వారంరోజులుగా పనిచేస్తున్నట్లు వీసీ తెలిపారు. విద్యార్థిసంఘాలతో వీసీ సమావేశం..కేయూ స్నాతకోత్సవాన్ని అడ్డుకుంటామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించడంతో శనివారం వారితో వీసీ ప్రతాప్‌రెడ్డి సమావేశమయ్యారు. కేయూ భూముల్లో యంగ్ ఇండియా ఇంట గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కేయూ భూములు కేటా యించవద్దని ఇప్పటికే విద్యార్థిసంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తుండటం, ఈసీ సభ్యుల దిష్టిబొమ్మ దహనం, రోజూ నిరసన కార్యక్రమాలు చేపడుతుండటంతో కేయూ 23వ స్నాతకోత్సవాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని, ఎలాంటి నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టవద్దని వీసీ విద్యార్థులకు సూచించారు.

# రైతులకు తప్పని తిప్పలు
# మళ్లీ యూరియా కోసం కష్టాలు



**దుగ్గొండి, జులై 05:** కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ యూరియా కోసం కష్టాలు పడాల్సి వస్తుంది చెన్నారావుపేట రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘం పరిధిలో రైతులు రెండు రోజులుగా యూరియా కోసం అనేక కష్టాలు పడుతున్నారు. వారం రోజులుగా వేచి చూడగా ఒక లారీ లోడు మాత్రమే సొసైటీకి కేటాయించారు.యూరియా వచ్చిందని తెలియడంతో పలు గ్రామాల రైతులు ఉదయం నుంచి బారులు తీరి నిల్చున్నారు. ఒక రైతుకు కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడంతో నాలుగు ఎకరాలు సాగు చేస్తున్న రైతు యూరియా కోసం తమ కుటుంబ సభ్యులను తీసుకువచ్చి లైన్‌లో నిలబెట్టినట్లు తెలిపారు. యూరియా కోసం గత ప్రభుత్వంలో లేని కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ మొదలయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు కావలసినంత యూరియాను అందుబాటులో ఉంచి రైతుల కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

# ఎంపీ చామల.. పనికిమాలిన విమర్శలు
# మానుకో : కల్లూరి రామచంద్రారెడ్డి



**యాదాద్రి భువనగిరి, జులై 05 :** బీఆర్ఎస్ పార్టీపై, నాయకులపై భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి పనికిమాలిన విమర్శలు చేస్తే సహించేది లేదని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి హెచ్చరించారు. " బీఆర్ఎస్ పార్టీ కార్యాల యానికి వచ్చి చూపిస్తా.. చూపిస్తా అని ఎంపీ చామల అంటున్నారు. ఏం చూపిస్తారు? మీకు చూపించాలని ఉంటే ఎస్ఎల్‌బీసీలో కూలిన శిథిలాల కింద ఇంకా తీయని శవాలను బయటకు తీసి చూపించండి. మీ ప్రభుత్వం అసమర్థత వల్ల శిథిలాల కింద చనిపోయిన మృతుల కుటుం బాలు కడసారి చూపునకు కూడా నోచుకోలేదు."''' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన ఎయిమ్స్ ఆస్పత్రిలో సంపూర్ణంగా అన్ని విభాగాలకు సంబంధించి ఇన్ పేషెంట్ సేవలు ప్రారంభించి మీ దమ్మేంటో చూపించాలని సవాల్ విసిరారు. ఎంపీగా గెలిచిన 14 నెలలు కాలంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలన్నారు. "లాగులు పగలగొడతా.. లాగులో తొండలు వదులుతా.. బట్టలూడదీస్తా%%% పేగులు బయటకు తీస్తా.. ఈ భాష ఎవరిదో..? ఈ భాషకు యజమాని ఎవరో తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని దుయ్యబట్టారు. మరోసారి బీఆర్ఎస్‌పై అడ్డగోలుగా వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్
# మెంట్ విడుదల చేయాలి : ఎండీ సయ్యద్



**చ్ఛంపేట రూరల్, జులై 05 :** రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ సయ్యద్ అన్నారు. ఎస్ఎఫ్ఐ అచ్చంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెండింగ్‌లో ఉన్న రూ. 8 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ.. స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక పేద విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.విద్యార్థులకు కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు కూడా ఇస్తలేవన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు విజయ్, చరణ్, సమీర్, సాయి, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి
# కాపాడండి : జూబ్లీహిల్స్ కార్పొరేటర్



**బంజారాహిల్స్, జూలై 5 :** ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖరీదైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున ్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఫిలింనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ.. గత ఆరునెలలుగా షేక్‌పేట మండలంలోని పలు బస్తీలు, కాలనీల్లో ప్రభుత్వ స్థలాలను కాజేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. నామమాత్రపు కేసులతో అధికారులు పరోక్షంగా కబ్జాలకు సహకరిస్తున్నారని ఆరోపించారన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో అధికారుల పాత్రతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల భాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. కబ్జాలకు పాల్పడుతున్నవారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని, రాజకీయ నేతల ఒత్తిళ్లకు అధికారులను కోరారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ అందజేయకుంటే సబ్ స్టేషన్లను ముట్టడిస్తాం

# రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ అందజేయకుంటే
# సబ్ స్టేషన్లను ముట్టడిస్తాం

**కొల్లాపూర్:** డీడీలు కట్టిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందించకపోతే విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడిస్తామని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొల్లాపూర్‌నియోజకవర్గానికి చెందిన రైతులతో కలిసి శనివారం జిల్లా కలెక్టర్ సంతోష్ కు వినతిపత్రానిన సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా ఇప్పటి వరకు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడంలేదని ఆరోపించారు. వానాకాలం సీజన్ ప్రారంభైన కూడా రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేయడం లేదన్నారు. రైతులకు రైతు భరోసా సరిగ్గా అందడం లేదని ఆరోపించారు.శాటిలైట్ కారణంగా దాదాపు 6వేల మంది సన్నకారు రైతులకు రైతు భరోసా వేయకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వేరుశెనగ పంట సాగు చేసే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను అందించాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, కోడేరు మండలా రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## ఐడ్రీమ్స్ యాంకర్‌పై పోలీసులకు ఫిర్యాదు



**బంజారాహిల్స్, జూలై 5 :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేయడంతో పాటు తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన ఐడ్రీమ్స్ చానెల్ యాంకర్ తదితరులపై చర్యలు తీసుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతూ.. గత నెల 24న ఐడ్రీమ్స్ తెలుగు చానెల్‌లో యాంకర్ సౌమ్యారెడ్డి, న్యాయవాది అరుణ్‌కుమార్‌ను ఇంటర్వ్యూ చేసిన సమయంలో అనేక అబద్ధాలు, నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ 1990 నుంచే ఫోన్ ట్యాపింగ్ చేయించాడని, 40వేల ఫోన్లను ట్యాప్ చేసి ఫామ్‌హౌజ్‌లో భారీ స్క్రీన్ పెట్టుకుని విన్నాడంటూ అవాకులు చెవాకులు పేలారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా టీఆర్పీ రేటింగ్స్ కోసం పార్టీ అధినేత కేసీఆర్‌తోపాటు ఇతర బీఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యాంకర్ సౌమ్యారెడ్డి, న్యాయవాది అరుణ్‌కుమార్‌తో పాటు ఐడ్రీమ్స్ చానెల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాసుదేవరెడ్డి, గాంధీనాయక్, మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జి బమ్మెర రామ్మూర్తి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**నల్లబెల్లి, జులై 07 :** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు ల ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ అధికారి, మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసులు ఇచ్చారు. సమ్మె నోటీసులు ఇచ్చిన వారిలో రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, జిల్లా కార్యదర్శి మునీశ్వర్, జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్,జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఉన్నారు.ఈ సందర్భంగా మోడం మల్లేశం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబరు కోడ్లను తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిని ప్రాథమిక హక్కుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.


# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : దండెంపల్లి సత్తయ్య



**రామగిరి, జులై 05 :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కోరుతూ ఈ నెల 9న చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హమాలీ కార్మికులందరూ పాల్గొనాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ నల్లగొండ టౌన్ కన్వీనర్ అవుట రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్టీల్, సిమెంట్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు వనమా దామోదర్, ఫెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి కార్పోరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తుందని దుయ్యబట్టారు.హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కనీస పెన్షన్ రూ.10 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు తెలిపారు. 10 జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్స్ అన్నీ ఏకమై ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమ్మెలో నల్లగొండ పట్టణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అద్దంకి నరసింహ, నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అవురేషు మారయ్య, వీరయ్య, పాల్గొన్నారు.

# ఐదో సంతానంగా కొడుకు

## కేసీఆర్ పేరు పెట్టిన ఆటోడ్రైవర్



**టేక్మాల్, జులై 5:** అతనో సాధారణ ఆటో డ్రైవర్.. బీఆర్ఎస్ అంటే అతడికి ఇష్టం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే ఎనలేని అభిమానం తనకు కొడుకు పుడితే కేసీఆర్ పేరు పెట్టుకోవాలనుకున్నాడు. అనుకున్నట్లుగానే మే నెలలో కుమారుడు జన్మించాడు. అతనికి కేసీఆర్ అని నామకరణం చేశాడు. కొడుకు బర్త్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కేసీఆర్ పేరుతో అధికారుల నుంచి బర్త్ సర్టిఫికెట్‌ను తీసుకున్నాడు.మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన జక్కుల చిరంజీవి సాధారణ ఆటో డ్రైవర్. అతడి భార్య పేరు చిత్ర. ఈ దంపతులు ఇద్దరికి ఐదుగురు సంతానం. చిరంజీవికి బీఆర్ఎస్ పార్టీ అంటే ఇష్టం. మాజీ సీఎం కేసీఆర్ అంటే ఎనలేని అభిమానం. కేసీఆర్ పట్ల తనకున్న అభిమానంతో తనకు కొడుకు పుడితే కేసీఆర్ అని పేరు పెట్టాలనుకున్నాడు. అయితే అప్పటికే ముగ్గురు సంతానం ఉండగా.. నాలుగవ సంతానంగా కూతురు జన్మించింది.ఐదో సంతానంగా కొడుకు పుడితే కేసీఆర్ అని పేరు పెట్టాలని నిశ్చయించుకున్నాడు. చిరంజీవి అనుకున్నట్టుగా ఈ ఏడాది మే నెల 21వ తేదీన చిత్ర మగ బిడ్డకు జన్మనిచ్చింది. చిరంజీవి దంపతులు తమ ఐదో సంతానంగా జన్మించిన మగ బిడ్డకు కేసీఆర్ అని నామకరణం చేశారు. కొడుకు బర్త్ డే సర్టిఫికేట్ కోసం చిరంజీవి ఎల్లుపేట గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేశాడు.

# కలుపు నివారణ చర్యలతో అధిక పంట దిగుబడి : ఏడీఏ నూతన్ కుమార్



**మనూరు, జులై 5 :** రైతులు పంట దిగుబడి రావాలంటే కలుపు నివారణ చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ ఏడీఏ నూతన్ కుమార్ అన్నారు. శనివారం మనూరు మండల పరిధిలోని రాణాపూర్, అతిమ్యాల్ గ్రామాల శివారులో పత్తి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పత్తి పంట సాగు చేసినప్పటి నుంచి 48 గంటలలోపు పత్తి పంటలో కలుపు నివారణ మందు.. పెండిమితాలిన్ ఎకరాకు 700మిల్లీమీటర్ మందును పిచికారి చేయాలని అన్నారు.కలుపు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటే పంట దిగుబడి అధికంగా సాధించవచ్చునని అన్నారు. దీంతోపాటు గుంటుకలు తోలడం వల్ల వేరు వ్యవస్థ బలపడుతుందని.. దీని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. అదే విధంగా రైతుల విశిష్ట గుర్తింపు కార్డులు చేసుకోవాలని, వీటి ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పీఎం కిసాన్ యోజన, పంటల భీమా, మౌలిక సదుపాయల కల్పన సహా పలు పథకాలు అమలవుతాయన్నారు. వీటన్నింటికి గుర్తింపు కార్డుల కోసం గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందు కు రైతులు ప్రతీ ఒక్కరు వారి వారి పేర్లతో రిజిస్ట్రే షన్ చేసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికే 19 రాష్ట్రాలతో ఒప్పందం చేసుకుని నమో దు ప్రక్రియ పూర్తి చేశామని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం మండల వ్యవసాయ అధికా రులకు శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహన్, ఏఈఓలు ప్రవీణ్ కుమార్, సంధ్యా, రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే బీరం



**కొల్లాపూర్ :** జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నియోజకవర్గంలోని జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చే జర్నలిస్టులు తమ సమస్యలపై రోడ్డుపైకి రావడం బాధాకరమన్నారు.జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. గతంలో తాను 30 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వపరంగా కలెక్టర్‌తో ప్రొసీడింగ్ ఇప్పించానని, ఆ రోజు గుట్టలు ఉన్న భూమిని లెవెల్ చేయించే ప్రయత్నం చేశానని వెల్లడించారు.ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియ నిలిచిపోయిందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రయత్నిస్తుంటే ప్రస్తుత పాలకులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు జర్నలిస్టులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, జిల్లా అధ్యక్షులు రామచందర్, నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు మల్లికార్జున, సాగర్, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య, సీపీ నాయుడు, రమణ, గోవిందు, మల్లయ్య, సందు శ్రీనివాసులు, కల్లెపు భాను ప్రకాష్, స్వాములు, శివ, రాములు, తరుణ్, సురేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జడ్పీటీసీ జంబులయ్య, మండల అధ్యక్షులు రామచందర్ యాదవ్ పాల్గొన్నారు.బీఆర్ఎస్ పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్, బీజేపీ, భజరంగ్‌దళ్, దళిత సంఘాల నాయకులు, సీపీఎం , కేవీపీఎస్, ఏబీవీపీ నాయకులు సంఘీభావం తెలిపారు.

# ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహమూర్తి రాజు ఆత్మహత్య



**విజయవాడ**లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహమూర్తిరాజు బలవన్మరణానికి పాల్పడ్డారు. అయోధ్యనగర్ క్షత్రియభవన్‌లో ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహమూర్తిరాజు ఆత్మహత్య చేసుకున్నారు, ఆదిత్య ఫార్మసీ ఎండీ ఆత్మహత్య విషయమై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. నరసింహమూర్తిరాజు ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనాస్థలిలోనే ఓ లేఖను కూడా పోలీసులు గుర్తించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు నరసింహమూర్తిరాజు ఇటీవల బెయిల్ మీద జైలు నుంచి బయటకు వచ్చారు.స్నేహితుడి హత్య కేసులో ఆదిత్య ఫార్మసీ ఎండీ నరసింహమూర్తిరాజును గతేడాది పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఆయన.. జైలు నుంచి ఇటీవలే బెయిల్ మీద బయటకు వచ్చారు. అయితే ఈలోపే బలవన్మరణానికి పాల్పడ్డారు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. మరోవైపు నరసింహరాజుమూర్తి ఆత్మహత్య విషయంపై సమాచారం అందుకున్న అతని భార్య హైదరాబాద్ నుంచి వెంటనే విజయవాడకు చేరుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.ఆస్తి కోసం నాయనమ్మను చంపిన మనవడుమరోవైపు జి.కొండూరు మండలం చెవుటూరులో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి కోసం సొంత నాయనమ్మను చంపాడో మనవడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెవుటూరులోని హైమావతి, చలపతిరావు దంపతులకు మామిడితోట, మాగాణి, ఇళ్ల స్థలం, దాబా ఉంది. వీరికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. చిన్న కూతురు, చిన్న కుమారుడు అనారోగ్యంతో మరణించారు. మరో కుమార్తె మూలపాడులో. పెద్ద కుమారుడు పరిటాలలో ఉంటున్నారు. అయితే వీరికి వేణుగోపాల్ అనే మనవడు ఉన్నాడు. అయితే నాయనమ్మ, తాతయ్య తమకు ఆస్తి రాకుండా చేస్తారనే కోపంతో.. వేణుగోపాల్ తన స్నేహితుడు ఆకుల గోపితో కలిసి నాయనమ్మ హైమావతిని హత్య చేశాడు.గ్రామశివార్లలో గేదెలు మేపుతున్న హైమావతిని ఆకుల గోపితో కలిసి వెదురు కర్రతో తలపై కొట్టి, పెట్రోల్ పోసి తగలపెట్టారు. అనంతరం ఇద్దరూ అక్కడ నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు.. రెండు బృందాలుగా గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాల సాయంతో నిందితుల కదలికలు గుర్తించి వేణుగోపాల్, ఆకుల గోపిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టు ఎదుట హాజరుపరిచి.. రిమాండ్‌కు తరలించారు.

# భర్త, పిల్లలకు విషమిచ్చి చంపేందుకు యత్నం భార్య, ఆమె ప్రియుడు అరెస్ట్




**లక్నో:** భర్త, పిల్లలకు విషం ఇచ్చి చంపేందుకు భార్య, ఆమె ప్రియుడు ప్రయత్నించారు. అది ఫలించకపోవడంతో భర్తను కత్తితో పొడిచి చంపేందుకు యత్నించారు. తప్పించుకున్న భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడ. దీంతో అతడి భార్య, ఆమె ప్రియుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భార్యాభర్తలైన నైనా శర్మ, గోపాల్ మిశ్రా బహ్జోయ్ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఇద్దరు కుమారులైన నాలుగేళ్ల చిరాగ్, ఏడాదిన్నర కృష్ణ వారికి ఉన్నారు.కాగా, ప్రియుడు ఆశిష్ మిశ్రాతో నైనాకు వివాహేతర సంబంధం ఉన్నది. దీంతో భర్త, పిల్లల అడ్డు తొలగించుకోవాలని వారిద్దరూ ప్లాన్ వేశారు. జూన్ 30న నైనా పాలలో విషం కలిపి భర్త, ఇద్దరు పిల్లలకు ఇచ్చింది. అయితే ఆ ప్లాన్ ఫలించలేదు. దీంతో జూలై 2న అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్రిస్తున్న గోపాల్ మిశ్రాను కత్తితో పొడిచి హత్య చేసేందుకు నైనా, ఆశిష్ ప్రయత్నించారు. తృటిలో తప్పించుకున్న గోపాల్ ఇంటి నుంచి బయటకు పరుగెత్తాడు. గట్టిగా అరిచి చుట్టుపక్కల వారి సహాయం కోరాడు. ఈ నేపథ్యంలో నైనా, ఆమె ప్రియుడు ఆశిష్ మిశ్రా అక్కడి నుంచి పారిపోయారు.అనంతరం గోపాల్ మిశ్రా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భార్య నైనాకు ఆశిష్ మిశ్రాతో వివాహేతర సంబంధం ఉన్నదని ఆరోపించాడు. వారిద్దరూ కలిసి తనను, తన పిల్లలను హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో పరారైన నైనా, ఆమె ప్రియుడు ఆశిష్ మిశ్రాను జూలై 4న అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలి పారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# డ్వాక్రా మహిళలకు శుభవార్త

## ఈ నెల 10 నుంచి వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ..




**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రం మహిళా సాధికారతకు ఒక గొప్ప ఆదర్శంగా నిలవాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శనివారం ప్రజాభవన్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక బృందాలకు టీఎస్‌ఆర్టీసీ నుంచి అద్దె చెక్కులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, వారిని నిజమైన బృందాలు ఆర్థికంగా లాభాలు ఆర్జించి, వారి కుటుంబాలు స్థిరపడి, ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతోనే ఈ ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తున్నామని వివరించారు.రాష్ట్ర విభజన తర్వాత దశాబ్ద కాలం పాలించిన గత ప్రభుత్వం (బీఆర్ఎస్) వడ్డీ లేని రుణాలు, మహిళా బృందాలకు ప్రోత్సాహకాలను నిర్లక్ష్యం చేసిందని ఉపముఖ్యమంత్రి విమర్శించారు. అయితే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను పునరుద్ధరించి, మహిళా బృందాలను ప్రోత్సహిస్తూ, వారిచే ప్రత్యేక వ్యాపారాలు చేయిస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో సభలు నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తుచేసుకున్నారు. మరోసారి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ వ్యాపారాలు చేపట్టాలనే అంశంపై ఈ నెల 7 నుంచి 9 వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో మహిళా బృందాలు సమావేశమై చర్చించుకోవాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. మహిళా బృందాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని టీఎస్‌ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా మొదటి దశలో కోటి రూపాయల అద్దెను నేడు అందించడం ఒక శుభ పరిణామమని ఉపముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో టీఎస్‌ఆర్టీసీ నుంచి మరింత పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని ఉపముఖ్యమంత్రి వివరించారు. మహిళా బృందాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతిచోట క్యాంటీన్ల నిర్వహణ, పాఠశాలల మరమ్మతులు, విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను కూడా మహిళా బృందాలకు అప్పగించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. మహిళా బృందాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

# హైస్పీడ్‌లో గోడను ఢీకొన్న బొలెరో వరుడితో పాటు 8 మంది మృతి

**సంభల్:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. బెలెరో వాహనం ఓ గొడను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న 8 మంది మరణించారు. వాళ్లు అంతా ఒకే కుటుంబానికి చెందినవారు. పెళ్లి కోసం వెళ్తున్న సమయంలో.. అదుపు తప్పి వాహనం గోడను ఢీకొన్నది. మృతుల్లో 24 ఏళ్ల పెళ్లి కుమారుడుఉన్నాడు. ఉదయం 6.30 ప్రాంతంలో జివానై గ్రామంలో ఘటన చోటుచేసుకున్నది. హై స్పీడ్‌లో వెళ్తున్న వాహనం.. జనతా ఇంటర్ కాలేజీ వద్ద అదుపు తప్పింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ఆ వాహనంలో మొత్తం 10 మంది ఉన్నారు. వధువు సూరజ్ కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. సంభల్‌లోని హర్ గోవిందపుర్ గ్రామం నుంచి వధువుకు చెందిన సిర్తౌల్ గ్రామానికి వెళ్తున్న సమయంలో ఘటన జరిగింది. ప్రమాదంలో అయిదుగురు అక్కడికక్కడే మరణించారు.



మరో ముగ్గురు చికిత్స సమయంలో ప్రాణాలు విడిచారు. ఇద్దరు ప్రయాణికులు ప్రస్తుతం క్రిటికల్ దశలో ఉన్నారు. బొలెరో వాహనంలో సామర్థ్యానికి మించి ప్యాసింజెర్లు ఉన్నారు. జనతా ఇంటర్ కాలేజీ గోడను ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగినట్లు ఏసీపీ అనుకృత్ శర్మ తెలిపారు. ప్రమాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. పీఎంవో సోషల్ మీడియా అకౌంట్‌లో సంతాపం తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడ్డవారికి 50వేలు ఇవ్వనున్నారు.

# అమెరికాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. వైట్‌హౌస్ మీదుగా దూసుకెళ్లిన 2 బాంబర్స్

**అమెరికా** అగ్రరాజ్యం అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం నేడు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రజలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బాణాసంచా కాలుస్తూ, కవాతుల మధ్య సందడిగా జరుపుకున్నారు. అధ్యక్షుడి అధికారిక నివాసం వైట్‌హౌస్‌లో సైతం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా 2 స్టెల్త్ బాంబర్స్ వైట్‌హౌస్ మీదుగా దూసుకెళ్లాయి. వాటికి బాల్కనీ నుంచి సతీమణి, ఫస్ట్‌లేడీ మెలానియాతో కలిసి ట్రంప్ సెల్యూట్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని వైట్‌హౌస్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. అమెరికా అమ్ములపొదిలోని అత్యాధునిక, వ్యూహాత్మక ఆయుధాల్లో ఒకటి. వీటిని ఇటీవలే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో అగ్రరాజ్యం ఉపయోగించిన విషయం తెలిసిందే. టెహ్రాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్‌లోని అణు కేంద్రాలపై జరిపిన ఈ దాడుల కోసం వీటిని ఉపయోగించింది. ఇవి అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను సైతం ఏమార్చి కచ్చితమైన దాడుల (ప్రెసిషన్ అటాక్స్)తో విరుచుకుపడగలవు.



40 వేల పౌండ్ల (18 వేల కిలోల) మందుగుండు సామగ్రిని మోసుకెళ్లగలిగే ఈ 'రాకాసి' యుద్ధ విమానాలు అత్యంత రక్షణ కలిగిన లక్ష్యాలను సైతం నాశనం చేయగలవు. స్టెల్త్ ఫీచర్లను కలిగి ఉండే ఈ బాంబర్లను గుర్తించడం, ట్రాక్ చేయడం, ప్రతిఘటించడం చాలా కష్టం. ప్రపంచంలో ఇప్పటివరకు ఉన్న సైనిక విమానాల్లో ఇదే అత్యంత ఖరీదైనది. ఒక్కో బీ-2 బాంబర్ ఖరీదు దాదాపు 210 కోట్ల డాలర్లు (రూ.18,182 కోట్లు). నార్త్‌రోప్ గ్రమ్మన్ కంపెనీ తయారు చేసిన ఈ భారీ, లాంగ్-రేంజ్ బాంబర్ మార్గం మధ్యలో ఇంధనాన్ని నింపుకోకుండా ఏకబిగిన దాదాపు 7 వేల మైళ్లు (11 వేల కిలోమీటర్లు), ఒకసారి రీఫ్యూయలింగ్‌తో 11,500 మైళ్లు (18,500 కిలోమీటర్లు) ప్రయాణించగలదు. ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా కేవలం గంటల వ్యవధిలోనే చేరుకోగలదు.

# కీవ్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా

**కీవ్:** కీవ్‌పై డ్రోన్లు, మిస్సైళ్లతో విరుచుకుపడింది రష్యా. గత మూడేళ్లలో ఇంత భారీ స్థాయిలో రష్యా ఎప్పుడూ దాడి చేయలేదు. బోర్డర్ వద్ద భూమిని ఆక్రమించే ఉద్దేశంతో రష్యా తన దాడి ప్లాన్‌ను మరింత తీవ్ర తరం చేసింది. కీవ్‌లో ఓ వ్యక్తి మృతిచెందగా, మరో 26 మంది గాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చాలా కీలక సంభాషణ నిర్వహించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. వైమానిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్న అంశంపై ఇద్దరు నేతలు డిస్కస్ చేశారు. ఆయుధ ఉత్పత్తి అంశంలోనూ రెండు దేశాల మధ్య చర్చ జరిగింది. రష్యాతో యుద్ధాన్ని ఆపే అంశంపై కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు జెలెన్‌స్కీ తన స్టేట్మెంట్‌లో తెలిపాడు. జెలెన్‌స్కీతో మంచి సంభాషణ జరిగిందని, యుద్ధం ఎప్పుడు ఆగుతుందన్న విషయాన్ని చెప్పలేనని, ఆ విషయం తనకు తెలియదని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల ఉక్రెయిన్‌కు



సైనిక సామాగ్రిని పంపడంలో అమెరికా జాప్యం చేస్తున్నది. కీలకమైన ఎయిర్ డిఫెన్స్ మిస్సైళ్ల షిప్‌మెంట్ కూడా నిలిచిపోయింది. ఉక్రెయిన్‌లో స్వదేశీ ఆయుధ పరిశ్రమను నిర్మించాలని ఆశిస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఏడు గంటల పాటు తీవ్ర స్థాయిలో వైమానిక దాడి జరిగిందని జెలెన్‌స్కీ చెప్పారు. గత కొన్ని రోజుల నుంచి ఉక్రెయిన్ నగరాలపై రష్యా దాడుల్ని తీవ్రతరం చేసింది. లాంగ్ రేంజ్ దాడులకు దిగుతోంది. వెయ్యి కిలోమీటర్ల బోర్డర్ ఏరియాలో ఉక్రెయిన్ దళాలపై రష్యా తీవ్ర వత్తిడి తెలుస్తున్నది. శుక్రవారం రాత్రి రష్యా సుమారు 550 డ్రోన్లు, మిస్సైళ్లు రిలీజ్ చేసింది. దీంట్లో ఎక్కువ శాతం షాహెద్ డ్రోన్లు ఉన్నాయి. 11 మిస్సైళ్లను కూడా రష్యా వదిలింది.

# తుంగభద్రకు పోటెత్తుతున్న వరద

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర కు వరద పోటు కొనసాగుతోంది. జలాశయానికి అధిక ప్రమాణంలో వరద నీరు చేరుతున్న కారణంగా జలాశయం భద్రతా దృష్ట్యా జలాశయం 21 క్రస్ట్‌గేట్ల నుంచి 62,610 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. జలాశయం పై భాగంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నకారణంగా జలాశయానికి అధిక ప్రమాణంలో వరద నీరు చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.73అడుగులకు నీరు చేరుకోగా, శుక్రవారం సాయంత్రం 6గంటల సమాయానికి 74,555 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగునీటి కాలువలకు 2707 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం 21 క్రస్ట్‌గేట్ల నుంచి 65,852 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు బోర్డు అధికారులు



వివరించారు. ఒక్కో క్రస్ట్ గేటు 2.5 అగుడుల చొప్పున పైకి ఎత్తి ప్రతి క్రస్ట్‌గేటు నుంచి 2,820 క్యూసెక్కుల నీరు నదికి విడుదల అవుతోందని బోర్డు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 76.612 టీఎంసీల నీరు నిలువ ఉంది. గత ఏడాది ఇదే సమయానికి జలాశయంలో కేవలం 10.089 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాల్వలకు నీటి విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు జిల్లాల్లో సాగుకు సిద్ధ ం చేసు ్న్న నార్లను పొలాలకు తరలిస్తూ సాగుకు సిద్ధం అవుతున్నారు.

# మహా రాజకీయాల్లో కీలక పరిణామం

**మహారాష్ట్ర** రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు (ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే) మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే , మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం



రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.

# పోటెత్తుతున్న వరద

**కర్నూల్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శ్రీశైలం జలాశయం కు వరద పోటెత్తుతుంది. కర్ణాటక, మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల మూలంగా ఓవైపు తుంగభద్ర, మరోవైపు జూరాల కు వరద ప్రవాహం జోరుగా ఉంది. దీంతో ఆయా ప్రాజెక్టులో కనిష్ట స్థాయిలో నీటిని నిలువ చేసుకొని వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు వదులుతున్నారు. ఇందులో జూరాల పవర్ స్టేషన్ నుంచి 28,734 క్యూసెక్కులు, స్పిల్ వే నుంచి 93,660 క్యూసెక్కుల నీటి ప్రవాహం చేరుతుంది. మరోవైపు సుంకేసుల బ్యారేజ్ నుంచి సుమారు 52,684 వేల క్యూసెక్కుల నీరు డ్యామ్ కు చేరుతుంది. మొత్తంగా శ్రీశైల జలాశయం ఇన్ఫ్లో1,75,078 నీటి ప్రవాహం ఉండడం విశేషం. ఎగువ నుంచి సుమారు 1.75 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండడంతో ప్రస్తుతం శ్రీశైలం నీటిమట్టం 885 అడుగులకు గాను, 877.10 అడుగులకు చేరుకుంది. ఇంకా జలాశయంలో 215 టిఎంసిల నీటి నిల్వలకు గాను, 166.4450 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఇక జలాశయం నుంచి 67,019 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది. ఇందులో కుడి విద్యుత్ కేంద్రం నుంచి 31,704 క్యూసెక్కులు, ఎడమ విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల చొప్పున మొత్తం 67,019 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది. సుంకేసుల బ్యారేజ్ 12 గేట్లు ఎత్తివేత%ొ%సుంకేసుల బ్యారేజ్ కు భారీగా వరదనీరు దీంతో బ్యారేజ్ చెందిన 12 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. కర్నూలు జిల్లాలోని సుంకేసుల బ్యారేజ్ పూర్తిస్థాయి నీటిమట్టం 1.20 టీఎంసీలు, ప్రస్తుతం 0.80 టీఎంసీలను నిల్వ ఉంచుకొని వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువల నదిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం సుంకేసుల బ్యారేజ్ కి ఎగువ నుంచి సుమారు 50.064 క్యూసెక్కుల నీటి ప్రవాహం చేరుతుంది.



# హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ వర్ష సూచన. రెడ్ అలర్ట్ జారీ

**హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్** ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. అనేక చోట్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇక ఈ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ముందు జాగ్రత్తగా రహదారులను అధికారులు మూసివేశారు . వారం రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి 69 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 40 మంది గల్లంతయ్యారు. దాదాపు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం నుంచి భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 260కిపైగా రోడ్లను మూసివేసినట్లు అధికారులు శనివారం తెలిపారు. అందులో మండి జిల్లాలోనే 176 రోడ్లు క్లోజ్ చేసినట్లువెల్లడించారు. భారీవర్షాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



# బీహార్‌లో ఓటర్ల జాబితాపై సమీక్ష.. సుప్రీంలో ఏడీఆర్ పిటీషన్



**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలని ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లేదా ఎస్ఐఆర్ చేయాలని తన ఆదేశాల్లో సూచించింది. దీన్ని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ వ్యతిరేకించింది. ఎన్నికల సంఘం ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఏడీఆర్ కేసు నమోదు చేసింది. ఈ ఏడాదిలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈసీ ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టాలని ఏడీఆర్ ఎన్జీవో తన పిటీషన్‌లో కోరింది. ఆ ఆదేశాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21, 325, 326ని ఉల్లంఘిస్తున్నట్లు ఉందన్నారు. ఈ పిటీషన్‌ను అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ ఫైల్ చేశాడు. సరైన విధానం లేకుండా ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తే లక్షలాది మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేరన్నారు. స్వేచ్ఛగా ఎన్నికలు జరగలేవన్నారు. ఓటర్ల జాబితా సవరణకు డాక్యుమెంట్లను తక్కువ సమయంలో సమకూర్చలేమన్నారు. 2003లో చివరిసారి బీహార్‌లో ఓటర్ల జాబితాను సమీక్షించారు. ప్రస్తుతం బూత్ ఆఫీసర్లు ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నారు. వెరిఫికేషన్ కోసం ఇంటింట తిరుగుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఎలక్టోరల్ రోల్ రివిజన్ కొనసాగుతుందని ఈసీ పేర్కొన్నది.


# పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : డీసీ జగన్

**కాప్రా, జూలై 5 :** ప్రతినిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పనిచేసే పారిశుధ్య సిబ్బంది తమ ఆరోగ్యం విషయమై జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి జగన్ అన్నారు. శనివారం కాప్రా డివిజన్ సైనిక్‌పురిలోని వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ పారిశుద్యవిభాగం అందజేసిన వ్యక్తిగత కిట్‌లను పారిశుద్య సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుద్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున వాటిని పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు .సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య




తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చున్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్మలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలా మంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి... చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తు న్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

# సాంకేతిక సామర్థ్యంతో చైనా బెదిరింపు




సెల్ ఫోన్లు దగ్గరనుంచి ఔషధాలకు ఉపయోగించే మూలకాల విషయంలోనూ చైనాపైనే భారత్ ఆధారపడుతుండడం గత కొన్ని దశాబ్దాలుగా పరిపాటిగా సాగుతోంది. భారత్ ప్రభుత్వం స్వదేశీ తయారీ, ఆత్మనిర్భర్ అనే నినాదాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం కలిగిన ఇంజినీర్లనే ఆయుధంగా చైనా ఉపయోగించి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత్ తన ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని విస్తృతంగా పెంచుకోవలసిన అవసరం ఏర్పడింది. చైనా ఇటీవల ఐ ఫోన్ తయారీ సంస్థ 'ఫాక్స్‌కాన్' కు చెందిన భారతీయ పరిశ్రమల్లోంచి చైనా ఇంజినీర్లను వెనక్కి తీసుకోవాలని ఆదేశించడం ప్రత్యేకంగా గమనించవలసిన విషయం. ఫాక్స్‌కాన్ సంస్థ చైనా లోను, అంతర్జాతీయంగా ఎన్నో కేంద్రాలను నెలకొల్పి పేరుగడించిన ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంస్థ.తమిళనాడు, కర్ణాటక ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీల్లోని సిబ్బందిలో చైనా ఇంజినీర్ల భాగం 1 శాతం కన్నా తక్కువే అయినప్పటికీ, వారెంతో కీలకమైన ఇంజినీరింగ్ పాత్రను నిర్వహిస్తున్నారు. వారిని వెనక్కి తీసుకోవడంలో చైనా అసలు ఉద్దేశం ఈ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే. దీంతోపాటు భారత్ పారిశ్రామిక అవసరాలకు ముఖ్యమైన క్లిష్టమైన యంత్రాలను సరఫరా చేయడంలో విపరీత జాప్యం కలిగించాలన్న ఎత్తుగడ కూడా ఉంది.ఇది ఒక విధంగా ఆర్థికపరమైన బెదిరింపు. అంతర్జాతీయ సంస్థల కార్యకలాపాలను అణగదొక్కడానికి, వారి ఉత్పత్తి స్థావరాలను మార్చడానికి చైనా తన తయారీ సామర్థ వ్యూహాలను అమలు చేస్తుంటుంది. అమెరికాతో వాణిజ్య యుద్ధ తీవ్రతను తగ్గించడానికి చైనా ఇటీవల ప్రయత్నించినప్పటికీ, దాంతో సంబంధం లేకుండా చైనా అమెరికా వ్యూహాత్మక ఆర్థిక పోరాటంలో చిక్కుకోవడంతో భారత్ వంటి దేశాలు ఇరుకున పడుతున్నాయి. అమెరికాతో వియత్నాం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంలో అమెరికాకు ఎగుమతి అయ్యే వియత్నాం ఉత్పత్తులపై 20 శాతం సుంకం విధించడానికి అమెరికా నిర్ణయించింది.అయితే వియత్నాం మీదుగా అమెరికాకు వెళ్లే చైనా ఉత్పత్తులపై 40 శాతం సుంకం విధిస్తోంది. అంటే చైనా ఉత్పత్తులను నిరోధించడానికే అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా తన వాణిజ్య భాగస్వాముల ద్వారా రాయితీలను భారీగా పొంది తన మార్కెట్‌ను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, చైనా తన వాణిజ్య భాగస్వాములను తన ఉత్పత్తుల సరఫరా గొలుసులో బంధించడానికి తన తయారీ సామర్థ్యాన్ని వినియోగిస్తోంది. 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా సభ్యత్వం పొందిన తరువాత పశ్చిమ దేశాలు, చైనా అవ్యక్త ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. చైనా నూతన ఆవిష్కరణలు, ఉన్నత స్థాయి తయారీపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, తక్కువ విలువ గలిగిన తయారీని మిగతా దేశాలకు వదిలివేసింది. ఈ అవకాశాన్ని చైనా బాగా వినియోగించుకుని భారీ స్థాయిలో తన ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు సరఫరా చేయడం, వివిధ విభాగాల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవడంలో ముందుంటోంది.ఇంతే కాకుండా ప్రపంచం మొత్తం మీద లభించే చైనాలోనే అత్యధిక శాతం అపురూప ఖనిజాలు లభిస్తున్నాయి. వీటిని 90 శాతం వరకు చైనా శుద్ధి చేయగలుగుతోంది. ఇక భారత్ విషయానికి వస్తే చైనా సరఫరా చేసే ఎపిఐ (అప్లికేషన్ ప్రొగ్రామింగ్ ఇంటర్‌నెస్), ఎలక్ట్రానిక్ పరికరాల భాగాలు, కెమికల్స్, మ్యాగ్నెట్లు, మొదలైనవి ఎంతో బ్రహ్మాండంగా ఉంటున్నాయి. ఈ విధంగా చైనాపై ఆధారపడడాన్ని బాగా తగ్గించుకోవాలంటే ఉత్పత్తి అనుసంధాన రాయితీలు (పిఎల్ఐ) పథకాలను భారత్ ఎంతో ఆశాజనకంగా తీర్చిదిద్దాలి. స్వదేశీ తయారీని, సరఫరాను పటిష్ఠంగా రూపొందించడానికి చాలా అవసరాలు తీర్చవలసి ఉంటుంది. ఈ మేరకు సాంకేతిక విద్యపై సునిశిత పరిశీలన తప్పనిసరి. భారత్‌లో ఏటా 1.5 మిలియన్ ఇంజినీర్లు తయారవుతున్నారు. వీరిలో 10 శాతం మంది మాత్రమే 2024లో ఉద్యోగాలు పొందగలిగారు.ఇంకా మరికొన్ని అంచనాల ప్రకారం భారత్‌లో ఏటా 6 లక్షల మంది ఐటి ఇంజినీర్లు తయారవుతున్నారు. అయితే పరిశ్రమలకు కావలసింది మెటీరియల్ ఇంజినీర్లు. పరిశ్రమ ఉత్పత్తుల తయారీకి వీరి అవసరం చాలా ఉంది. కానీ వీరి సంఖ్య తగినంతగా లేదు. ఈ ఇంజినీర్ల వాసి, రాశి పెంచుకోవాలంటే ఆయా సాంకేతిక రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టడం, ఆ మేరకు పాలనా విధానాలు అమలు చేయడం ఎంతో అవసరం. చైనా నుంచి సాంకేతికంగా నైపుణ్యంలోనూ, కీలక ఉత్పత్తుల సరఫరా లోనూ ఎదురవుతున్న సవాళ్లను, బెదిరింపులను ఎదుర్కోవాలంటే భారత్ ముందు చూపుతో నైపుణ్యంతో కూడిన సాంకేతికతను అభివృద్ధి చేయాలి. నిదానంగా తన సాంకేతిక నైపుణ్యంతో తయారీ రంగాన్ని విస్తరింప చేసుకోవాలి. లేకుంటే కీలకమైన యంత్రాల విడిభాగాల తయారీ, సరఫరాలో చైనా ముందు భారత్ దుర్బలంగా మారుతుంది.అయితే ఇటీవల భారత ప్రభుత్వం రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పనకు ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో రూ. 2 లక్షల కోట్ల వరకు వెచ్చించడానికి నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమైన ఉద్దేశం అని చెప్పవచ్చు. వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించాలన్నదే ఈ పథకం లక్ష్యం. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకంతోపాటు ప్రైవేట్ రంగ ఆవిష్కరణల కోసం తయారీ రంగం, ఆవిష్కరణలు, ఉద్యోగాల కల్పన, తదితర రంగాలను ప్రోత్సహించడానికే ఈ అద్భుతమైన ప్రణాళిక అని ప్రభుత్వం చెబుతోంది. ఇలాంటివి సత్ఫలితాలు అందిస్తే చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ వర్ధిల్లుతుందని ఆశించవచ్చు.



# అవినీతి జాడ్యానికి మందేది

అక్కడ జరిగింది పండుగ, జాతర ఉత్సవాలు కాదు. ప్రభుత్వాధినేతల, రాజకీయ నాయకుల పర్యటనలు కావవి. ఆనందోత్సవాల కేరింతలు, మిరుమిట్లు కొలిపే పటాకుల హంగామా మధ్య ఊరు ఊరంతా సంబరాల కోలాహలం. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి తహసిల్దార్ ఎసిబికి పట్టుబడిన వ్యవహారంలో ప్రజలు స్పందించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ లంచగొండి ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ప్రజలను పీడించిన తీరుతో ప్రజలు ఆ సంఘటన పట్ల ప్రదర్శించిన ఆహాభావాలు వారు ఎంత విసిగిపోయారో స్పష్టం చేస్తాన్నవి. రెవెన్యూ, హెూమ్, పురపాలక పట్టణ అభివృద్ధి, నీటిపారుదల, స్టాంపులు రిజిస్ట్రేషన్లు మొదలగు విభాగాలలో రోజురోజుకూ అవినీతి వేళ్లూనుకుపోతోంది. సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారుతున్నాయని, సివిల్ పంచాయితీలకు కేంద్రాలుగా వాటిని పోలీసులు మార్చుతున్నారని ఇటీవల హైకోర్టు తీవ్రమైన ఘాటు వ్యాఖ్యలు చేసింది.హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పోలీస్ స్టేషన్లలో జరిగే అవినీతి దందాలు మరోసారి చర్చకు వస్తున్నాయి. రాష్ట్రంలోని పలు మెడికల్ కాలేజీలు (%వీవఎఱఖ్షశ్రీ జశీశ్రీశ్రీవస్త్రవం%) అడ్డదారుల్లో అనుమతులకోసం అనుకూల నివేదికలు ఇవ్వడానికి జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) అధికారులకు లంచాలు ఇచ్చిన విషయంలో సిబిఐ కేసు నమోదు కావడం అవినీతి పరాకాష్ఠకు మచ్చుతునక. 2025 తొలి అర్ధ సంవత్సరంలో (జనవరి - జూన్) ఎసిబి కేసుల పురోగతిని ఎసిబి డైరెక్టర్ జనరల్ కార్యాలయం జులై 1న ప్రకటన విడుదల చేసింది. ఎసిబి ప్రకటన వెలువడిన నాడే తలకొండపల్లి ఎంఆర్ఒ పట్టుబడి రెండో అర్ధ సంవత్సరంలో మొదటి కేసుగా నమోదు కావటం అక్రమార్కుల బరితెగింపు తనాన్ని సూచిస్తోంది. ఈ ఏడాది ఆరు నెలల కాలంలో ఎసిబి 126 కేసులను నమోదు చేసి 125 మందిని అరెస్టు చేసింది. రూ 24,57,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో రూ. 27,66,60,526 కోట్ల రూపాయల ఆస్తులను వెలికి తీసినట్లు ఎసిబి ప్రకటించింది.ప్రతి నిత్యం ఏదో ఒక శాఖకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులకు పట్టుబడుతున్నప్పటికీ అవినీతి తిమింగలాల్లో మార్పు రావడం లేదు. ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అవినీతి సంఘటనలకు సంబంధించి పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తున్నప్పటికీ ఏమాత్రం సిగ్గు, భయం లేకుండా ప్రజల ముందు బిచ్చగాళ్ల లెక్క చేతులు చాపుతున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులలో ఎసిబి జరిపిన దాడులలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ఇఎన్‌సి, ఇఇ, హెచ్ఎండిఎ టౌన్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్‌ల వందల కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు బహిర్గతం కావడంతో ప్రజలు ఉద్యోగులను ఈసడించుకునే పరిస్థితులు నెలకొన్నాయి. బడా కాంట్రాక్ట్ సంస్థలు చేసే నాసిరకం పనులు గుడ్డిగా ఆమోదించినందులకు, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులను ఇచ్చినందులకు ప్రతిఫలంగా కోట్ల రూపాయల అక్రమ ఆస్తులను పోగేసుకున్నారు.రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ఇది జరిగే పని కాదు. ఎసిబి లెక్కల ప్రకారం రోజురోజుకు కేసులుపెరుగుతున్నాయే తప్ప ఏమాత్రం తగ్గటం లేదు.

# ఇకనుం'చైనా' మారేనా

చైనా రాజకీయాలు ఎప్పుడూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాయి. చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ (సిసిపి) నాయకత్వంలో జిన్‌పింగ్ గత దశాబ్ద కాలంగా అధ్యక్షుడిగా, పార్టీ జనరల్ సెక్రటరీగా అపారమైన అధికారాన్ని కేంద్రీకరించారు. 2025లో చైనా రాజకీయ రంగంలో కొత్త పరిణామాలు, ముఖ్యంగా జిన్‌పింగ్ అధికారం చుట్టూ ఊహాగానాలు తలెత్తుతున్నాయి. 2012లో అధికారంలోకి వచ్చిన జిన్‌పింగ్ చైనా రాజకీయ వ్యవస్థలో అధికారాన్ని గణనీయంగా కేంద్రీకరించారు. 2018లో అధ్యక్ష పదవీ కాలపరిమితిని రద్దు చేయడంతో జిన్‌పింగ్ జీవితకాలం అధికారంలో ఉండే అవకాశం సృష్టించబడింది. 2023 లో నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ఆయనకు మరో ఐదేళ్ల పదవీకాలాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.ఇది ఆయనకు పార్టీ లోనూ, ప్రభుత్వంలోనూ ఉన్న బలాన్ని స్పష్టం చేసింది. అయితే, 2025 జూన్‌లో జరిగిన సిసిపి పొలిట్‌బ్యూరో సమావేశంలో కొత్త నియమాలు ప్రతిపాదించబడ్డాయి. ఇవి జిన్‌పింగ్ స్థాపించిన శక్తివంతమైన కమిటీలు, సంస్థలను నియంత్రించే లక్ష్యంతో ఉన్నాయని కొన్ని ఎక్స్ పోస్టులు సూచిస్తున్నాయి. ఈ నియమాలు జిన్‌పింగ్ ఏకపక్ష నిర్ణయాలను పరిమితం ) చేయడానికి, అధికార వికేంద్రీకరణకు దారితీసే సంస్థాగత యంత్రాంగాన్ని సృష్టించవచ్చని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ చర్చలు చైనా రాజకీయ వ్యవస్థలో



అసాధారణమైనవి. ఎందుకంటే జిన్‌పింగ్ నాయకత్వంపై ఇప్పటివరకు ఉన్న పట్టు సడలిందని అసందిగ్ధ వార్తలు, ఊహాగానాలు వస్తున్నాయి.చైనాలో అధ్యక్ష అధికార మార్పిడి గురించి బహిరంగ చర్చలు, వార్తలు రావడం చాలా అరుదు. సాధారణంగా ఆ ఇనుప తెరలు చీల్చుకుని బయటకు రావడం దాదాపు అసాధ్యం. అయితే, 2025లో చైనా ఆర్థిక సవాళ్లు.. ఇన్‌ఫ్లేషన్, యువతలో నిరుద్యోగం, మార్కెట్ సంక్షోభం జిన్‌పింగ్ నాయకత్వంపై ఒత్తిడిని పెంచాయని కొందరు భావిస్తున్నారు.

# లైన్స్ క్లబ్ విస్తృతంగా సేవలందించాలి

**జిల్లా గవర్నర్ లయన్ కె.చంద్రశేఖర్ ఆర్య ఘనంగా లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**



తొర్రూరు:డివిజన్ కేంద్రంలో ఉన్న లైన్స్ క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ తొర్రూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శు క్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కే .చంద్రశేఖర్ ఆర్య ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా లో పట్టణంలోని వివిధ లెన్స్ క్లబ్బులు ప్రజాసేవలో ఉన్నాయని పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు క్లబ్బుకు నూతనంగా ఎన్నికైన తాను మొదటగా వివేకానంద యువజన సంఘానికి అధ్యక్షునిగా పనిచేస్తూ వివిధ సంఘాలలో పలు బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో సమాజసేవలో పాల్గొంటున్నానని తనను గుర్తించి లైన్స్ క్లబ్ వారు గత సంవత్సరం క్లబ్బులో కోశాధికారిగా అవకాశం ఇచ్చారని తిరిగి సంఘ అధ్యక్షునిగా అవకాశం ఇవ్వడం పట్ల నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. వెనకాల పరిమితులు అందరి సహకారంతో విరివిగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతిష్టను పెంచుతానని తెలిపారు. నూతనంగా క్లబ్బుకు ప్రధాన కార్యదర్శిగా వేగురి శ్రీనివాస్ కోశాధికారిగా విద్యాల సోమన్న ఎన్నికైనారు. నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ పూర్వ అధ్యక్షులు లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు అభిమానులు శా ల్వలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు సుధాకర్ రెడ్డి వెంకటేశ్వర్లు లైన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కే రాజేందర్ రెడ్డి, టి .లక్ష్మి నరసింహారావు , శారద, వి .దీప, వి .శైలజ డాక్టర్ కే యాదగిరి రెడ్డి డాక్టర్ పి కిరణ్ కుమార్ డాక్టర్ రామ్ నరసయ్య, శ్రీదేవి రెడ్డి, కందగట్ల సోమశేఖర్, డి .సరేష్ మచ్చ సురేష్, శ్రీధర్ శ్రీనివాస్ తదితర క్లబ్బు సభ్యులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి



రామన్నపేట:యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఎన్.పి.ఆర్.డి మండల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారని, వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.పి. ఆర్.డి రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ, మండల సహాయ కార్య దర్శి పున్న శ్రీధర్, జినుక లావణ్య, మోటి రాజు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి




రామన్నపేట:భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట పట్టణ ఏడవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఆకాశాన్నంటే అద్దాల మేడలు నిర్మాణం చేసే కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని, కనీస ఆరోగ్య భద్రత లేకుండా పోయిందని అన్నారు. సంక్షేమ బోర్డులో ఏళ్ళ తరబడి పెండింగ్లో ఉన్న ఫైళ్లు పూర్తి కావడం లేదని, లేబర్ కార్యాలయాల చుట్టూ తిరిగి చెప్పులు అరుగుతున్నాయి తప్ప రావాల్సిన పరిహారాలు అందడం లేదని వాపోయారు. భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన బడ్జెట్ ఇతర ప్రభుత్వ పథకాలకు దారి మళ్ళించడం సరికాదని అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ జూలై 9న జరిగే కార్మిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొద్దుపల్లి వెంకటేశం, సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య పాల్గొనగా అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రాసాల రమేష్, కార్యదర్శిగా బుడ్డ ప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా తన్నీరు కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా గొరిగె మల్లేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా బుడ్డ శ్రీకాంత్, అంకమరాజు, కోశాధికారిగా కొల్లూరి నాగరాజు, సభ్యులుగా కార్తీక్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావడం అభినందనీయం

**ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త**



శేర్లింగంపల్లి: చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావడం అభినందనీయమని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు అన్నారు. శనివారంఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదా నం చేసిన రక్తదాతలు అన్నదాతలతో సమానమేనమేనని అన్నారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్‌బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్,ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్రఅధ్యక్షుడు కట్ట రవి కుమార్,పబ్బ మల్లేష్ గుప్త,దారా లక్ష్మణ్ గుప్త,కే ఎస్ సంపత్ కుమార్ గుప్త,జయకృష్ణ గుప్త,బడంపేట్ వెంకటేష్ గుప్త,వనమా శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త,ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త,కోటేశ్వర రావు,పృధ్వీ గుప్త,కే వి గుప్త. జయకిశోర్ గుప్త,నటరాజుగుప్త,గాయత్రీ ,లలిత లు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటితోనే మంచి ఆరోగ్యం సొంతం: చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్



ఎల్బీనగర్: స్వచ్ఛమైన నీటినీ తీసుకుంటే ఆరోగ్యం మన సొంతం అవుతుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ లోని రామకృష్ణాపురం పార్కులో పి డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ నేత మంచి నీరు త్రాగుటకు సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచినీటిని తీసుకుంటేనే చాలా రోగాలు దరి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి గడ్డి, అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి,ధనరాజ్ గౌడ్, ఖిల్ల మైసమ్మ చైర్మన్ సురేష్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం తలాటి రమేష్ నేత, గట్ల రవీంద్ర, రాజు నాయక్,పగడాల ఎల్లయ్య జ్ఞానేశ్వర్ యాదవ్, పెదవురా సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



రామన్నపేట:కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాల అవలంబించే మోడీ ప్రభుత్వ మెడలు వంచేందుకే జూలై 9న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో సకల జనులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యం లో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న దని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ దేశంలో పేదలు పెరిగేలా వ్యవహరిస్తున్నదని, పెరుగుతున్న నిత్యావసర ధరల మూలంగా సామాన్య ప్రజలు జీవించే పరిస్థితి లేదని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలకు ఉపాధిని దూరం చేస్తున్నదని, కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొద్దుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయ కులు కల్లూరి నగేష్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, డివైఎఫ్ఐ నాయకుడు గుండాల నరేష్, మునికుంట్ల లెనిన్, శానకొండ రామచంద్రం, వృత్తిదారుల సంఘం నాయకులు వేముల మల్లేశం, జనపాల లక్ష్మణ్, దేవరపల్లి బిక్షంరెడ్డి, నాయకులు రాసాల రమేష్, బుడ్డ ప్రసాద్ నాగరాజు, నాగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా



మహాదేవపూర్: మంథని నియోజక వర్గంలో అణగారిన వర్గాల టిఆర్ఎస్ బిఆర్ ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందినటువంటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మెరుగు లక్ష్మణ్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది. ముఖ్యంగా పార్టీకి రాజీనామా చేయడంలో పార్టీలో జరుగు తున్న అనగారిన వర్గాల కార్యకర్తల విషయంపై మంథని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మండల నాయకులు పార్టీలో ఉన్నటు వంటి బడుగు బలహీన వర్గాలకు చెంది నటు వంటి కార్యకర్తల విషయంలో వారు వ్యవహరి స్తున్న తీరు పట్ల చాలా బాధకర సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది ముఖ్యంగా మంథని నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీలో డబ్బులు ఉన్న వాళ్లకే బలిసినోళ్లకే అలాగే పెద్ద పెద్ద కార్లు ఉన్నోళ్లకు బిల్డింగులు ఉన్నోళ్ళకే ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తున్నారు. కాబట్టి ఇకముందు ప్రజా సంఘాల తోటే నా యొక్క జీవిత లక్ష్యం జీవిత గమ్యం ఉంటదని ఇకముందు మండలంలో ఉంటున్నటువంటి అన్ని వర్గాల ప్రజల సమస్యల కొరకే పని చేస్తానని మెరుగు లక్ష్మణ్ తెలియజేశారు.

# సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం



రామన్నపేట:జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాను సారం, యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, ఆశ్రమాలు, టెక్ కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళికాబద్ధంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, కె.కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్న అక్షిత



మహాదేవపూర్:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల నుండి మాడిగ అక్షిత ఎనిమిదవ తరగతి విద్యార్థిని ఈనెల 1వ తారీకు రోజున భూపాలపల్లిలో అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నేడు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ లో జరగబోయే సబ్ జూనియర్ అండర్ 14 ట్రై అత్లాన్ విభాగంలో పాల్గొంటుందని, పాఠశాల పిడి గురుసింగ పూర్ణిమ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఈ ఓ ప్రకాష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత మాట్లాడుతూ విద్యార్థిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయలు మడక మధు, సుధారాణి, సరితా దేవి,హెూలీ పాషా, శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం,సమ్మయ్య, లీలారాణి,రజిత, సాహెదా బేగం,ప్రసూన, దీపిక,ఆంజనేయులు, అజ్మత్ పాషా అక్షితను అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి: ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



ఎల్బీనగర్: హస్తినపురం డివిజన్ పరిధిలోని టీ.కె.ఆర్.కాలేజ్ సమీపంలో నివాసం ఉండే రాము భుజంనొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడు తున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందిం చిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

# రైతుల వద్ద అధిక కమిషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవు

**చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**



ఎల్బీనగర్ :రైతు సంక్షేమమే మాకు ముఖ్యం అని రైతుల వద్ద అధిక కమిషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవు అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్‌లో కమిషన్ ఏజెంట్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. సమా వేశానికి మార్కెటింగ్ డిపార్ట్మెంట్ నుండి ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు హాజరయ్యారు. చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల ఇతరుల లైసెన్స్ పేరుతో నడుస్తున్న బినామీ ఏజెంట్లపై చర్యలు, కమిషన్ ఏజంట్లు తీసుకోవాల్సిన బాధ్యతలపై చర్చించడం జరిగింది అని అన్నారు.మార్కెట్ బయట రైతుల ముసుగులో నడుస్తున్న దళారి వ్యవస్థ పై కూడ చర్యలు చేపట్టాలని నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, వైస్ చైర్మన్ భాస్కర చారి,సభ్యులు మచ్చేందర్ రెడ్డి,లక్ష్మి,గణేష్ ,గోవర్ధన్ రెడ్డి,అంజయ్య,ఇబ్రహీం,జైపాల్ ,బండి మధుసూదన్ రావు, నవరాజ్, రఘుపతి రెడ్డి , మార్కెట్ కార్యదర్శి ఎండి వహీద్, పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆర్ఎంపి క్లినిక్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన మండల వైద్యాధికారి



మెట్ పల్లి :జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం లో ఈరోజున డా.ఎల్లాల అంజిత్ రెడ్డి మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మెట్లపల్లి పట్టణ పరిధిలోని ఆర్ఎంపీల క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపీలు పరిధిని దాటి వైద్యం చేయకూడదని రోగులకు సలైన్లు పెట్టడం, ఇంజక్షన్లు చేయడం, అతిగా అనవసరమైన ఆంటీబయాటిక్ లాంటి మాత్రలు వినియోగించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడకూడదని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని క్లినిక్ బోర్డుల పైన ప్రథమ చికిత్స కేంద్రము అని మాత్రమే ఉండాలని అన్నారు. ఆర్ఎంపీలు తమ పరిధి దాటి చికిత్స అందించినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీల్లో సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు డ్రైవర్లకు ప్రోత్సాహకం అందజేత



తొర్రూర్: పట్టణ కేంద్రంలోని స్థానిక టీజీ ఆర్టీసీ డిపో ఆవరణలో జూన్ నెలలో అత్యధిక కే ఎం పి ఎల్ తీసుకు వచ్చిన డ్రైవర్లు డి రాంచంద్ మొదటి స్థానంలో నిలిచినం దుకు గాను, వి నర్సయ్య రెండవ స్థానంలో నిలిచినందు కుగాను డిపో మేనేజర్ వి. పద్మావతి శనివారం వారికి ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ అత్యధిక కేఎంపిఎల్ తీసుకొచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత రెడ్డి, ఎం ఎఫ్ విజయ్ కుమార్, ఎం సి గోపాల్ రెడ్డి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# తవ్వకాలలో బయటపడ్డ ఈదమ్మ తల్లి విగ్రహం



అమ్రాబాద్: అమ్రాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ చివర మెయిన్ రోడ్డు పై మన పూర్వీకులు చెప్పినట్లుగా ఈదమ్మ దేవాలయం వద్ద రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన సందర్భంగా అక్కడ ఈదమ్మ తల్లి విగ్రహము బయటపడడం జరిగింది గ్రామస్తులు హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకము చేసి ప్రస్తుతానికి అక్కడే తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగింది రోడ్డు విస్తరణ పనులు అవ్వగానే అక్కడే దేవాలయ నిర్మాణాన్ని చేపట్టాలని రోడ్డు విస్తరణ అధికారులను గ్రామస్తులు కోరుచున్నారు

## గ్రామాలలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలి: ఎంపీడీవో కరీం



,పరిగి: పరిగిమండల పరిధిలోని పోల్కంపల్లి, పేట మాదారం, మాదారం గ్రామపంచాయతీలను ఎంపీడీవో ఎం ఎ కరీం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజన్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో ఎక్కడ నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. నర్సరీలో ఉన్న మొక్కల ప్లాంటేషన్ సరైన విధంగా జరిగేటట్లు చూడాలన్నారు. మొక్కలను నాటిన తర్వాత వాటిని సంరక్షించే బాధ్యత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారన్నారు. ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు సమస్య తలెత్తకుండా చూడాలని, ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరెడ్డి, కవిత, దానమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొహర్రం పీర్ల పండుగకు బందోబస్తు కల్పించాలి



మహేశ్వరం : మహేశ్వర్ మండల కేంద్రంలోని 5.6. తేదీలలో జరిగే మొహరం పీర్ల పండుగ ఉత్సవాలకు మహేశ్వరం మండలంలోని 1.అమీర్పేట. 2.గొల్లూరు. 3.నాగారం. 4.సందిపల్లి. 5.మన్ సన్ పల్లి. 6.పెండ్యాల్. 7.కల్వకోల్. 8.దుబ్బచర్ల. 9.సుబాన్ పూర్. 10.పోరండ్ల. 11. గట్టుపల్లి. గ్రామాలలో శనివారము. ఆదివారం రోజున రాత్రి పీర్ల ఊరేగింపు ఉంటుంది. ఆదివారం రోజున సాయంత్రం పీర్ల పండుగ ఉంటుంది కాబట్టి మహేశ్వరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్ . మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. మొహర్రం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ .తదితరులు పాల్గొన్నారు.

## డా. మనోజ్ రెడ్డికి మెడికల్ ఎక్సలెన్సీ 2025 అవార్డు ప్రధానం



బషీర్ బాగ్: రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ను పురస్కరించుకొని "మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు 2025" ను యుపిహెచ్సి ముషీరాబాద్, భోలక్ పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ఐఏఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ ఎక్సలెన్సీ అవార్డు తనకు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ డాక్టర్ బి.విజయ్ భాస్కర్, డా. కీర్తన యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమరభేరి విజయం కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఫలితం

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ : టీపీసీసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బి స్టేడియం లో నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి అద్భుతంగా విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడి కృషి ఫలితమని ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.సభను విజయవంతం చేసేందుకు కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకుల వరకు అందరూ అహర్నిశలు కృషి చేశారని సభ పెద్దఎత్తున విజయవంతం అయిందని రాష్ట్రంలో ప్రతి మారుమూల నుంచి నాయకులు సభలో పాల్గొన్నారని ఆయన అన్నారు.సభకు పిలవగానే రాష్ట్రానికి విచ్చేసి 2 రోజులపాటు ఇక్కడే ఉండి పీసీసీ పీఏసీ సమావేశాలలో కార్యవర్గ సమావేశంలో సభలో పాల్గొన్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్లు కాంగ్రెస్ క్యాడర్ కు ఎంతో స్ఫూర్తినిచ్చారని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.సభ ను విజయవంతం చేసేందుకు మండల అధ్యక్షులు, బ్లాక్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు, ఎంపీ లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంచార్జ్ లు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎంతో కృషి చేశారని అన్నారు సభ సక్సెస్ ప్రతి ఒక్కరి కృషి అని, సభ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అన్ని సజావుగా జరిగేలా కృషి చేసిన వారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



# ఓటర్ లిస్టు నుండి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు తొలగింపు

### గృహానికి నోటీసులు అతికించిన అధికారులు



వేములవాడ:మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఓటర్ లిస్టు నుండి ఓటు హక్కును తొలగిస్తూ వారి స్వగృహానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి సిబ్బంది నోటీసులు అతికించారు.. గత కొన్నీ రోజుల క్రితం పౌరసత్వ వివాదం కేసులో ఉన్నత న్యాయస్థానం భారతదేశ పౌరుడు కాదు అని జర్మనీ పౌరుడు అని నిర్ధారిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన విషయం విధితమే.. 2009 లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబు భారతీయుడు కాదని అతను అక్రమ మార్గాల ద్వారా ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాడని దానిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వారు వివరణ చేపట్టి రమేష్ బాబు భారతీయ పౌరుడు కాదని జర్మనీ పౌరుడు అని న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగింది..గతంలో 2013 లో హై కోర్టు రమేష్ బాబు ఓటర్ జాబితాలో అక్రమంగా తన పేరును నమోదు చేసుకున్నట్లుగా తీర్పు ఇవ్వడం జరిగింది.రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడైనని నిర్ధారించినందున ఎన్నికల ఓటర్ జాబితా నుండి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 02 తేదీ లోపు సమాధానం ఇవ్వాలని వేములవాడలోని నివాసానికి ఇటీవల నోటీస్ అంటించిన రెవెన్యూ అధికారులు.ఎలాంటి అభ్యంతరాలు తెలుపకపోగా శనివారం రమేష్ బాబు పేరును ఓటర్ జాబితా నుండి పేరు ను తొలగిస్తూ రమేష్ బాబు నివాసానికి నోటీస్ అధికారులు అంటించారు.

# జర్నలిస్ట్ సంక్షేమానికి పకడ్బందీ చర్యలు మంత్రి శ్రీధర్ బాబు

### మంథని ప్రెస్ క్లబ్ ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని: జర్నలిస్ట్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రెస్ క్లబ్ ను సందర్శించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న, అధికారంలో ఉన్నా కూడా రాజకీయాలకు అతీతంగా మంథని ప్రజల శ్రేయస్సు అభివృద్ధి కోసం పని చేశానని అన్నారు. ప్రెస్ క్లబ్ లోని మీడియా మిత్రులు ఫోర్త్ పిల్లర్ లాగా తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. గత పాలకుల హయాంలో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పత్రికలు, పాత్రికేయ మిత్రులు వారధిగా ఉన్నారని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న పాత్రికేయులకు గతంలో పట్టాలు పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. జర్నలిస్ట్ మిత్రులు కోరిన విధంగా ఇందిరమ్మ ఇండ్లు, సిఎస్ఆర్ నిధులు, ఇతర సంక్షేమ పథకాలు అమలు లో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లయ గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యత ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### -సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



కల్వకుర్తి: నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి అండగా ఉండి,వారికి చూపును అందించే ప్రయత్నం చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ అభినందనీయమని ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్లోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్%e% శంకర నేత్రాలయ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు స్థానిక ప్రముఖ డా.దామోదర్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మొదటి రోజు 800 మందికి పైగా శిబిరానికి హాజరయ్యారని అందులో 600 మందికిపైగా కంటి పరీక్షలు,35 మందికిపెంట్లు కంటి శుక్లాల సర్జరీలకి దక్కర్లు ఎంపిక చేశారని 300 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి శిబిరాన్ని సందర్శించి ఉచిత కంటి వైద్య శిబిరం సేవలను పరిశీలించి,అద్దాల పంపిణీ,కంటి సర్జరీలకు సంబంధించిన పలు విషయాలు వైద్యుల బృందంతో చర్చించి ఐక్యత ఫౌండేషన్ ని అభినందించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి మాట్లాడుత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీ యం అని,గత కొన్ని నెలలుగా నేను ఎక్కడ చూసినా సుంకిరెడ్డి సామాజిక సేవలు గమనిస్తున్నాననని,వాటికి సంబంధించిన పలు గురించి కూడా నేను తెలుసుకున్నానని,వారికి సమాజం పట్ల,ప్రజలకు ఏదో చెయ్యాలనే సేవా దృక్పథానికి అభినంది స్తున్నానని, సుంకిరెడ్డి లాగే ప్రతి ఒక్కరు సమాజం పట్ల ఎంతో కొంత సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని,పేదలకు ఉచిత కంటి సర్జరీలు,అద్దాల పంపిణీ వంటి వ్యయంతో కూడుకున్న సేవలను పేద ప్రజలకి అందిస్తున్నందుకు వారిని ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తు,ఒక గొప్ప కార్యక్రమానికి ఆహ్వానం చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు,యువజన నాయకులు పర్వపాకుల రమేష్, మాజీ సర్పంచ్ శ్రీరాములు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్, యూసుఫ్ బాబా, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

మహబూబాబాద్:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన గా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కై అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మద్దతును తెలియజేస్తూ మహబూబాబాద్ పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక వర్గానికి నష్టదాయకంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని ఇట్టి నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాడాలని నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తు జులై 9న జరుగు అఖిలభారత సమ్మెలో కార్మికులతో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య జిల్లా నాయకులు మైల యాకయ్య జి సక్రు బానోత్ నరసింహ తోకల వెంకన్న రామచంద్రు మురళి ఎస్కే బాబు బిక్షం రవి వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన

### మహిళల భద్రతపై షీ టీం అవగాహన సదస్సు

నిజామాబాద్:నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కేంద్రంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మోపాల మండలం ఎస్ఐ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంసి స్కూల్, ఓ ప్రైవేట్ పాఠశాలలు షీ టీం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్త న లేదా ఎవరైనా వేధించు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ను కానీ అది దేయాలని కోరారు. ఆటో డ్రైవర్ ప్రయాణం చేసిన తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదు. ఇచ్చినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ నేరాల్లు మీ అకౌంట్లో డబ్బులు హెూల్ అయ్యాయని ఓటీపి నంబర్ చెప్పాలని. ఎవరైనా ఓటిపి నంబర్ అడుగుతే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాలని ఆయన కోరారు. చిన్నపిల్లలు డ్రగ్స్ తీసుకోకూ డదు.ఎవరైనా మీ ప్రాంతంలో డ్రగ్స్ తీసుకున్నట్లయితే వెంటనే పోలీసులకు సమా చారం అందించండి. సిగరెట్, మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమతులు ఎవరైనా పరిసర ప్రాం తాల్లో జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చండి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పోలీస్ డి ప్రమోద్ రేఖ రాణి, కవిత, హరికరాణి , శ్రీకాంత్ షీ టీం, పవన్ కుమార్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ రజిత, ఫౌండేషన్ మహేష్, సంధు కుమార్ నిహారిక, అమూల్, శ్రీనివాస్ పవన్ స్వరూప, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.



# బహుజన ఐక్యతకు సూత్రం ఏది?

భారతదేశం అనేది వేలాది సాంస్కృతిక వారసత్వం చరిత్ర ఉంది భిన్న సమూహాలు భిన్న సాంస్కృతులు ఉన్న గొప్ప దేశం .పాలకుల నిర్లక్ష్యం కారణంగా సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయింది విభిన్న సాంస్కృతిక సమాజం అంతరాల కుల వ్యవస్థ ప్రధానంగా ఒక సామాజిక నిర్మాణంగా రూపుదిద్దుకుంది. అయితే ఈ నిర్మాణం సమాజాన్ని కేవలం విభజించడమే కాకుండా, ఎన్నో తరాలుగా అన్యాయాన్ని, అసమానత లతో కూడిన నిచ్చెన మెట్ల కుల వ్యవస్థని కొనసాగించింది. కులాల మధ్య అసమ్మతి, తక్కువతనపు భావన, అధికారానికి దూరం వంటి సమస్యలు సమాజాన్ని దెబ్బతీశాయి. ఇటువంటి పరిస్థితిలో కులాల మధ్య సమన్వయం అనేది చారిత్రిక అవసరంకులాల మధ్య సమన్వయానికి అవసరమైన మూల సూత్రాల ను రూపుదిద్దుకొని అంతరాలు లేని వ్యవస్థను నిర్మాణం వైపు ఉద్యమాలు సాగాల్సిన అవసరం ఉంది

**సామాజిక న్యాయం..**

కులాల సమన్వయానికి జీవగర్రా నినాదం సూత్రం సామాజిక న్యాయం. శతాబ్దాలుగా నిస్సహాయంగా బతికిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమతుల్యం తీసుకురావాలి. రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు వంటి విధానాలు ద్వారా సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.


**అన్యోన్యత, పరస్పర గౌరవం..**

ప్రతి కులానికీ తాను నిర్వహించిన వృత్తి, జీవన శైలి పట్ల గౌరవం ఇవ్వడం ముఖ్యం. ఒక వర్గం మిగతా వర్గాన్ని తక్కువగా చూడకుండా, ప్రతిఒక్కరిని సమానంగా గౌరవించడం ద్వారా మాత్రమే మానవీయ సంబంధాలు బలపడతాయి.

**మత, భాష, కుల భేదాలు లేని మానవతా దృక్పథం..**

కులం కంటే ముందుగా మనిషి మనిషిగా చూడగల సామర్థ్యం ఏర్పడాలి. హ్యూమనిజం (మానవతా భావం) అనేది సమానత్వానికి మొదటి మెట్టు. ప్రాథమికంగా ఇది సాధించినాడు అనుకున్న లక్ష్యం వైపు పురోగమించవచ్చు"నేను ఎవరు?", "మరి నువ్వెవరు?" అనే ప్రశ్నలు కంటే "మనమందరం ఒక్కటే" అనే దృక్పథం పెంపొందించాలి.

**సామూహిక ప్రయోజనాల పట్ల ఏకాభిప్రాయం..**




సమాజంలో అన్ని వర్గాలు కలిసి ఉండాలంటే, వారిలో సామూహిక లక్ష్యాలు, పోరాటాలు మీద ఐక్యత అవసరం. ఉదాహరణకి విద్య, ఆరోగ్యం, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో అన్ని కులాలూ ఒకే దిశగా కదలాలి.

**సాంస్కృతిక ఆమోదం, మేళవింపు..**

ప్రతి కులానికీ తనదైన సాంస్కృతిక సంపద ఉంది. వాటిని తక్కువతనంతో కాకుండా, ఒక శక్తిగా అంగీకరించాలి. అన్ని వర్గాల సాంప్రదాయాలను భాగస్వామ్యంగా చేసుకుంటూ, సమష్టిగా ఉత్సవాల్ని జరుపుకోవడం, కళల్ని గుర్తించటం, భాషల్ని ఆదరించడం ద్వారా సమన్వయం పెరుగుతుంది.

**ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం..**

ప్రతి కులం, వర్గం తన సమస్యలను ప్రాతినిధ్యం ద్వారా చెప్పగలగాలి. రాజకీయాల్లో, పాలనలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా వాదనలు, పరిష్కారాలు రావచ్చు. అధికారం సమంగా పంచుకుంటే సామరస్యం పెరుగుతుంది.

**విద్య, అవగాహన..**

కులాల మధ్య ముసుగుగా ఉన్న అజ్ఞానం తొలగించాలంటే, విద్య ఒక శక్తివంతమైన సాధనం. కులాల చరిత్ర, వాస్తవాలు, వారి గొప్పతనాన్ని విద్యా పాఠ్యాంశాలలో చేర్చి, పరస్పర అవగాహన పెంచాలి
కులాల మధ్య సమన్వయం అనేది కేవలం ఒక భావన మాత్రమే కాదు. అది ఒక రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక చైతన్యం. మన సమాజం సుస్థిరంగా, సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాలు ఒకే నావలో పయనించాలి. కుల విభేదాల్ని తొలగించి, పరస్పర గౌరవం, సమానత్వం,ఐక్యతతో ముందుకెళ్లే దిశగా సమాజాన్ని మలచుకోవడమే ఈ శతాబ్దపు గొప్ప సవాల్. కులాల మధ్య సమన్వయానికి మార్గదర్శకంగా మనం ప్రతిదినం ప్రవర్తించాలి. కులాల మధ్య సమన్వయం ఏర్పడి పరస్పర సంఘీభావంతో మండల సాగించినాడే సమాజంలో మెరుగైన సౌభ్రాతృత్వ వాతావరణం ఏర్పడుతుంది అది సామాజిక వ్యవస్థ బలోపేతంతో పాటు మనుషుల మానసిక వికాసానికి తోడు అవుతుంది అప్పుడే సామాజిక న్యాయ సూత్రం బొమ్మ కడుతుంది



- దొమ్మాట వెంకటేష్- ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్
ఫోరం ఫర్ సోషల్ జస్టిస్

# యువతే రాజకీయ భవిత




భారతదేశ జనాభాలో సుమారుగా 60 శాతం మంది యువతే, వాళ్లు ఈ ప్రపంచానికి తమ శక్తిని చాటుతున్నారు. ఐటీ రంగం, స్టార్టప్‌లు, పరిశోధన, అంతరిక్ష విజ్ఞానం, ఆర్మీ వంటి రంగాల్లో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కానీ ఇదే యువత రాజకీయాల్లో మాత్రం తీవ్రంగా వెనుకబడిపోతున్నారు. ఇది కేవలం వ్యక్తిగత వెనుకడుగు కాదు, ప్రజాస్వామ్య పరంగా అత్యంత ఆందోళన కలిగించే పరిస్థితి.వాళ్లు ఓటు వేస్తున్నారు, సోషల్ మీడియాలో రాజకీయం గురించి చురుగ్గా



చర్చిస్తున్నారు. గ్రామాలలో రచ్చబండల దెగ్గర రాజకీయల గురించి రాజకీయ నాయకుల గురించి చర్చలు వాదనలు జరుపుతారు కానీ పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టే యువత మాత్రం చాలా తక్కువగా ఉన్నారు.ఇలా ఎందుకు జరుగుతోంది? దీని వెనుక ఉన్న కారణాలేంటి..
యువత రాజకీయాల పట్ల విముఖత ఎందుకు చూపుతుంది. రాజకీయాలపై అపహాస్యం, అసహ్యం.
"రాజకీయాలు మురికి కూపం", "చీకటి ప్రపంచం" అనే భావనలు యువతను వెనక్కి లాగుతున్నాయి.వారసత్వ రాజకీయాలతో కొత్తవారికి అవకాశాలే లేవు. చాలా పార్టీల్లో కుటుంబ వారసత్వాలే ఆధిపత్యం చూపుతున్నాయి. సామాన్య యువతకు అవకాశాలు లేకుండా పోయాయి. కులం, మతం, డబ్బుతో ఎన్నికల పోటీలు నడుస్తున్నాయి. నైపుణ్యం, నీతికి స్థానమే లేకుండా డబ్బు, కులతత్వమే నిర్ణాయకంగా మారిన రాజకీయ సమీకరణలు యువతలో భరోసా తగ్గిస్తున్నాయి.

**విచ్చలవిడిగా ఓటు విక్రయాలు..**

ఎన్నికల సమయంలో లిక్కర్, నగదు వంటి ప్రలోభాలకు ఓటర్లు లొంగి పోవడం, నిజాయితీ గల యువతకు నిరాశ కలిగిస్తోంది.విద్యావ్యవస్థలో పౌరచైతన్యం లోపించింది. పాఠశాల స్థాయిలోనే రాజకీయ అవగాహన, చట్టాలపై పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉంది.

**సోషల్ మీడియా యాక్టివిజం %-% కీబోర్డ్ పోరాటం మాత్రమే..**

ప్రత్యక్ష రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకపోయినా, సోషల్ మీడియాలో ప్రశ్నించడానికి, ప్రచారానికి యువత పరిమితమవుతోంది.కానీ యువత రాజకీయాలకు దూరంగా ఉండడం ప్రమాదకరం.ఎందుకంటే? రేపటి భవిష్యత్తు అంతా యువతదే అలాంటి యువతకు ఎం కావలి వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేయాలంటే చదువుకున్న విచక్షణ విలువలతో కూడిన యువత తప్పకుండా రాజకీయాలలోకి రావాలి రాజ్యాధికారంలో వుండాలి. ఉపాధి, వ్యవసాయం, విద్య, టెక్నాలజీ వంటి అంశాలు యువతకు నిత్య సంబంధితమైనవి.పాత తరం నాయకత్వం వేగం లేక, ప్రజల సమస్యల పట్ల అవగాహన లేక అభివృద్ధి దూరమవుతుంది. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం, పారదర్శకత, టెక్నాలజీ వాడకాన్ని యువత బాగా నేర్చుకుంది.అవినీతికి వ్యతిరేకంగా పోరాడే తత్వం, క్రియాశీలత యువతలో సహజంగా ఉంది.నూతన పాలనా శైలి - ప్రజలకు చేరువైన, డిజి టల్ ఆధారిత పాలన అవసరం ఉంది. ఇది యువత చేతిలో సాధ్యమవుతుంది.

**రాజకీయాల్లోకి రావడం యువతకు ఓ ఎంపిక కాదు..బాధ్యత!**

రాజకీయాల్లో పాల్గొనడం యువత బాధ్యతగా భావించాలి. దేశ భవిష్యత్తు గురించి యువత ఆలోచించాలి అంటే %-% రాజకీయాలలో గళమెత్తాలి. శాసనసభలు, లోక్‌సభల్లో యువత శాతం చాలా తక్కువగా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం. నిజానికి నేటి యువతే రేపటి నాయకులు. వాళ్లు మౌనంగా ఉంటే ఈ దేశ పాలనా విధానం మారదు.

**యువతకు మార్గదర్శనం %-% ఎలా ముందుకు వెళ్లాలి ?**

ఓటును చక్కగా వినియోగించాలి. డబ్బు, కులం ఆధారంగా కాదు, అభ్యర్థి పనితీరు, నైతికత ఆధారంగా ఓటు వేయాలి. గ్రామస్థాయిలో పాలనలో చురుకుగా పాల్గొనాలి. సర్పంచ్ స్థాయి నుంచే ప్రయాణం మొదలుపెట్టాలి. విద్యార్థి సంఘాలు, యువజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలి. విమర్శకులు కాకుండా %-% పరిష్కారాలు చెప్పే నాయకులుగా ఎదగాలి.ప్రలోభాలకు లొంగని ధైర్యం కలిగిన యువత కావాలి. నైతిక విలువలు, ప్రజల పట్ల ప్రేమ కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి

**భారత రాజకీయం..యువత చేతిలో భద్రమయ్యే మార్గం..**

అవినీతి, పాతకాలపు పాలనా పద్ధతుల నుండి విముక్తి కావాలంటే %-% యువత ముందుకు రావాల్సిందే. నేడు మన దేశం సాంకేతికంగా ముందడుగు వేస్తున్నా, పాలనా రంగంలో మాత్రం పాత పద్ధతులు కొనసాగుతూనే ఉన్నాయి. దీన్ని మార్చే శక్తి యువతలో ఉంది.ప్రశ్నించే యువత కావాలి. పోరాడే యువత కావాలి.పాలించే యువత కావాలి. పౌరులుగా మాత్రమే కాక, నాయకులుగా ఎదగాలి. మార్పు కోసం ఎదురు చూసే స్థితి కాదు %-% మార్పును నడిపించే బాధ్యత తీసుకునే సమయం ఇది.దేశాన్ని ప్రేమించడం అంటే దేశం పట్ల గౌరవం చూపడం మాత్రమే కాదు. దాని పాలనా తత్వాన్ని పునరావిష్కరించడం కూడా. దేశం మనదే అంటే దానిని నడిపించేదీ కూడా మనమే కావాలి. నూతన భారత నిర్మాణానికి యువతే కీలకం.



జి. అజయ్ కుమార్
సామాజిక విశ్లేషకులు

# ఐదు బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్ చార్జీలను ఎత్తివేశారట..




ఎస్బీఐ, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ లు శుక్రవారం నాడు ఈ సంగతిని ప్రకటించినట్లు మీడియాలో వార్తలు ప్రసారం అయ్యాయి. ఈ నెల నుంచి ఈ పద్ధతి పూర్తిగా అమలులోకి వస్తుందని వీటిలో కొన్ని బ్యాంకులు తాజాగా చెప్పినట్లు ప్రకటనలు వచ్చాయి. ఇలాంటి చార్జీలను తాము 2020 లోనే ఎత్తి వేశామని ఎస్బీఐ ప్రకటించుకున్నది. కానీ ఆచరణలో ఇది నిజం కాదు. కనీస మొత్తం నిల్వలు లేని సేవింగ్స్ ఖాతాల్లో అపరాధ రుసుం విధించడం మనలో చాలా మందికి అనుభవమే అయి ఉంటుంది. తరచూ మన ఖాతాల్లో ఉన్న చిన్న చిన్న మొత్తాలను అపరాధ రుసుము అనే సాకుతో కోత వేయటం వల్ల అనేక మంది పేదలు ఇబ్బందుల పాలవడం నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇలా పేదల ఖాతాల నుంచి కోట్ల రూపాయలను బ్యాంకులు చాలా కాలంగా దోచుకుంటూ ఉన్నాయి. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం ఇలాంటి అపరాధ రుసుములు, చార్జీలను వసూలు చేయడం లేదని ప్రకటించుకున్నాయి. అయితే ఈ బ్యాంకులు తరచూ ఇలా చార్జీలను వసూలు చేస్తూనే ఉన్నాయని చాలా మంది ఖాతాదారుల నుంచి అనేక ఫిర్యాదులు నిత్యం వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఇండియా ఖాతాదారుల నుంచి ఇలాంటి ఫిర్యాదులు ఎక్కువ. అనేక మంది పేదలు, నిరక్షరాస్యులు, వృద్ధులు, వితంతువులు, రైతులకు ఇప్పుడు ఏదో ఒక బ్యాంకు ఖాతా ఉంటున్నది. వీరి పొదుపు ఖాతాల్లో వెయ్యో, 1500 వందలో నిల్వ ఉంటూ ఉంటాయి. మందులు మాకులు లాంటి అత్యవసరాలకు మాత్రమే వీళ్లు ఏటీటీఎంలకు వెళ్లి తమ ఖాతాలోని ఆ డబ్బును డ్రా చేసుకునే ప్రయత్నం చేస్తూ ఉంటారు. కానీ అలా డ్రా చేసేందుకు వెళ్లినప్పుడు వీరు షాక్ కు గురవుతూ ఉండడం చాలా మందికి అనుభవమే. తమ ఖాతాలో ఉండవలసిన డబ్బు డ్రా చేసుకోలేకపోవటం చాలా మందికీ అనుభవమే.
తమ చిన్న మొత్తం ఎలా మాయమై పోయిందో వీరికి అర్థం కాదు. మినిమం బ్యాలెన్స్, ఏటీఎం చార్జీల, ఎస్ఎంఎస్ అలర్ట్ చార్జీల పేరిట బ్యాంకులు ఆ పరిమిత మొత్తాలను బ్యాంకులు మింగివేయడం దీనికి కారణాలు. దీనిపై సదరు బ్యాంకు బ్రాంచిలను వారు విచారిస్తే చాలా నిర్లక్ష్య పూరిత సమాధానాలు అధికారులు,సిబ్బంది నుంచి వస్తూ ఉండడం చాలా మంది తరచూ ఎదురయ్యే అనుభవం. ఇది వాస్తవం కాగా మినిమం బ్యాలెన్స్ చార్జీలను తాము ఎప్పుడో ఎత్తి వేశామని ప్రకటనలు ఇచ్చుకోవడం ఒక విధమైన మోసమే కదా. ఇదీ ఈ దేశంలో ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల ధోరణి. టై కట్టుకొని సూట్ వేసుకొని వచ్చి తప్పుడు పత్రాలతో రుణం పొందడానికి వచ్చే వారికి బ్యాంకులు చాలా మర్యాదలు చేస్తూ ఉంటాయి. రుణాలు తీసుకొని దివాలాలు ప్రకటించి, రుణాలను ఎగవేసే వారి పట్ల ఎంతో గౌరవ,మర్యాదలు ఇస్తూ ఉండడం మనకు తెలుసు.ఇలా వేల కోట్ల రుణాలను ఎగవేసి రాచ మార్గంలోనే విదేశాలకు వెళ్లి పోవడం, అక్కడ అత్యంత ఖరీదైన విలాసవంతమైన జీవితాలను గడుపుతున్న వైట్ కాలర్ నేరస్తుల జాబితా పెద్దదే. వీరిపై ఎలాంటి చర్యలూ ఉండవు. వీరు తీసుకున్న సదరు రుణాలను సర్కారు మాఫీ చేసి పారేస్తుంది. పేదలు, సామాన్య ఖాతాదారుల పట్ల మాత్రం ఇలా చాలా అమర్యాదగా ప్రవర్తించి వారిని బ్యాంకింగ్కు దూరం చేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతాలు, డిజిటల్ బ్యాంకింగ్ అని పెద్ద,పెద్ద ఉత్తుత్తి కబుర్లు చెబుతూ భారీ ప్రచారం పొందుతూ ఉంటున్నది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలి



**మిర్యాలగూడ:** గత నాలుగు సంవత్సరా లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నిటిని విడుదల చేయాలని కోరుతూ శనివారం రోజున ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని వారి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్సు పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువ పత్రాల కోసం కళాశాలలకు వెళితే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు.రెండు వేల కోట్లకు టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు.

## చికిత్స పొందుతూ మహేష్ మృతి



**నెల్లికుదురు:** కారు బైకును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన మహేష్ చికిత్స పొందుతూ కన్ను మూశాడు. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహుల గూడెంకు చెందిన అంబటి మహేష్(39) ఈనెల 28న తన సొంత పనిపై బైక్ పై తొర్రూర్ కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మునిగల వీడు సబ్ స్టేషన్ సమీపంలో అతివేగంగా, అజాగ్రత్తగా ఎదురుగా వస్తున్న కారు మహేష్ బైక్ ను ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర రక్త గాయాలు కాగా మానుకోటలోని ఓ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుంచి ఖమ్మం,అటు నుంచి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో శనివారం కన్నుమూశాడు. ఈ మేరకు మృతుని సోదరుడు అంబటి ఉమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఐక్యతతోనే రాజ్యాధికారం..




**హైదరాబాద్:** ఐకమ త్యమే బలం, మనమందరం మరింత ఐక్యతతో రాజ్యాధి కారం వైపు వడివడిగా అడుగు లేద్దామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మలు పిలుపునిచ్చారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.రామ్మోహన్ రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారమే లక్ష్యంగా, ధ్యేయంగా, క్రమశిక్షణ, దృఢ సంకల్పం తో ముందుకు సాగుదామన్నారు. సంఘం నూతన అధ్యక్షుడుగా పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా బండి పద్మక్కలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం అంబర్ పేట మున్నూరుకాపు ప్రముఖులు అలీ కేఫ్ సమీపాన ఉన్న కృష్ణారెడ్డి ఫంక్షన్ హాలులో గజమాలలు, శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి. రామ్మోహన్ రావు,రాంపల్లి జైహింద్,బోనం వీరబాబు, సిహెచ్ శ్రీనివాస్, చెంగలి చంద్రమోహన్, మిరియాల శ్రీనివాస్, శ్రీధర్, ఉప్పు సత్యనారాయణ, పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**,సూర్యాపేట:** సూర్యాపేట ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మోరిపాక రాజు, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి అశోక్ గౌడ్, సహాయ కార్యదర్శిగా తంగేళ్లపల్లి కృష్ణ, కోశాధికారిగా చిత్తలూరి సైదులు, ఆర్గనైజర్ గా గుగులోతు మల్సూర్, సభ్యులుగా తరాల శ్రావణ్, తాడూరి ఉపేందర్ గౌడ్, ధరావత్ రాము, పేరం నరేందర్, పోల నరేష్, ఎస్.కె నజీర్, ఏనుగ విజయ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి, అశోక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ కేర్ హాస్పిటల్ సమీపంలోని రోహిత్ డయాగ్నస్టిక్ సెంటర్ అడ్డా ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. యూనియన్ సభ్యులందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.24 గంటల పాటు అందుబాటులో ఉండే తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ అంబులెన్స్ ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఎక్స్ దవాఖానలో అరుదైన శస్త్ర చికిత్స



**హైదరాబాద్ :** ఉప్పల్ ప్లాసెంటా పెర్క్రెటా, బ్లాడర్ ఇన్వేజన్ ట్విన్ ప్రెగ్నెన్సీ కలగలిసిన అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్సను టీఎస్ దవాఖాన వైద్యుల బృందం విజయవంతం గా పూర్తి చేసింది. బంజారాహిల్స్ లోని దవాఖానలో వైద్యులు అరుదైన ప్రాణాంతక గర్భధారణ సమస్యను విజయవంతంగా నిర్వహించి. ఆమె ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడారు. ఈ కేసులో ప్లసెంటా ఏర్క్రెటా అనే తీవ్రమైన సమస్య గుర్తించి పరిష్కరించారు. జహీరాబాద్ కు దిన ఆయేషా సిద్ధికా 28 వారాల గర్భంతో డీసీడీఏ (%ణజణూ%) ట్విన్ బిడ్డ లతో తరచూ రక్తస్రావంతో బాధపడుతూ దవాఖానలో చేరారు. ప్రపంచవ్యా ప్తంగా ట్విన్ ప్రెగ్నెన్సీ ం ప్లసెంటా పెర్క్రెటా ం బ్లాడర్ ఇన్వేజన్ కలిపిన పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా ప్రతి 50,000 గర్భధారణ మహిళల్లో ఒక్కసారి మాత్రమే జరుగుతుందని తెలిపారు. ఈ ఆపరేషన్ అనంతరం 10 రోజుల పాటు నిరం కర పర్యవేక్షణ తర్వాత, ఆయేషా ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్. కీర్తికారెడ్డి, చైర్మన్, డాక్టర్, దీపక్ రాజు మేనేజింగ్ డైరెక్టర్. రవీంద్ర రెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీకాంత్ వొడ్నాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, నవ్యయూనిట్ హెడ్ పాల్గొన్నారు.

## త్రిశక్తి మాత దేవాలయంలో అమ్మవారికి హెూమం

**కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హెూమం నిర్వహించారు.వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు.వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు.దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు.అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. తొమ్మిది రోజులు పట్టణ ప్రజలకే పూజలందుకుని డీజే చెప్పుల మధ్య దాండియా నృత్యాలతో



పురవీధుల గుండా నిమజ్జనానికి బయలుదేరిన వారాహి మాత ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్:** మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో డిమాండ్ చేసినా అమలుకు నోచుకోలేదని అన్నాడు. బోనాల ఉత్సవాలను ఘనంగా జరగాలని మహంకాళి అమ్మవారిని కోరుతున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 268 దేవాలయాలకు బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం కోటి 62 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత, కార్పొరేటర్ లు, అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా



ప్రకటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. బోనాలను వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశం తో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకే కాకుండా ప్రైవేట్ ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. అదే పరంపర ను కొనసాగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తుండటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆలయాల అలంకరణ, బోనాల ఉత్సవాల కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 13 వ తేదీన జరిగే మహంకాళి జాతర, 14 న నిర్వహించే రంగం, అంబారీ పై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగేలా అందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుర్మ హేమలత, టి.మహేశ్వరి, దీపిక, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్ శర్మ, శ్రీదేవి, మహంకాళి ఆలయ చైర్మన్ కామేష్, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**సూర్యాపేట:** వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంత రెడ్డి ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. శనివారం స్థానిక 31వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో నిలిచిన నీటితో దోమల సంఖ్య పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వేగంగా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు.ఇంటి చుట్టు పక్కల నీరు నిలిచేలా ఉంచకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలకు నిరంతరంగా వాహికలు ఇచ్చేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.తాగునీటి భద్రత కూడా అత్యంత కీలకమని, ప్రతి ఇంట్లో వాడే నీటిని తగినట్లు కాచి వాడాలని, ట్యాంకులు, కుళాయి నీరు పరిశుభ్రతను నియమితంగా పరీక్షించాలని సూచించారు. అంతేకాక, వ్యాపార, వాణిజ్య సముదాయాలు తమ వద్ద నిక్షేపిస్తున్న చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని తెలిపారు.వీధుల్లో సంచరించే కుక్కలు, పందుల వంటి జంతువులు అనారోగ్యానికి కారణం కావచ్చని, వాటిపై కంట్రోల్ చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా శిథిల భవనాల్లో నివసించే వారు వర్షాకాలం ముందు అక్కడి నుండి వెళ్లాలని, ప్రమాదాలను నివారించుకోవాలని సూచించారు.పౌరులు, విద్యార్థులు పరిశుభ్రతను ఒక జీవన శైలిగా తీసుకుని అనుసరించాలి అని, అందులో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని కమిషనర్ హనుమంత్‌రెడ్డి తెలిపారు. వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడమే మంచిదని, అందుకు మున్సిపల్ శాఖ పౌరులతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక మహిళా సంఘాల సభ్యులు,



విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంటలను విచ్ఛిన్నం చేసే పరిశ్రమలు వస్తున్నాయి

**సికింద్రాబాద్ :** పాలమూరు జిల్లాలో వ్యవసాయ పంటలను విచ్ఛిన్నం చేయడానికే పరిశ్రమలు వస్తున్నాయని ప్రొఫెసర్ డి. నరిసింహారెడ్డి అన్నారు. పంజాబ్లో పదేపదే వరి పండించడం వల్ల భూమి సహజసారాన్ని కోల్పోయి, రసాయన ఎరువులు వాడకం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని అన్నారు. నీళ్ళ పంపిణీ వినియోగం సమానం జరగటం లేదన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సాగునీటి లేమి కరువు కాటకాలు-వలసలు విస్తాపనా ఎంతకాలం అనే అంశం పై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నరిసింహరెడ్డి మాట్లాడుతూ... పాలమూరు జిల్లా అత్యంత వెనుకబడి ఉన్నప్పటికి ఆ జిల్లా అభివృద్ధి కోసం పాలకులు ప్రయత్నాలు చేయడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తీసే పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కొదండరాం మాట్లాడుతూ... పాలమూరు జిల్లా సమస్యలను పాలమూరు అధ్యయన వేదిక ప్రజల ముందుకు తీసుకురావడం అభినందనీయం అన్నారు. వెనుకబాటుకు ఈ జిల్లా ఒక నిదర్శనమన్నారు. నీటి సమస్యల




గురించి పెద్ద ఎత్తున అందోళన చేయ వలసిన అవసరం ఉందన్నారు. ప్రముఖ ఇంజనీర్ దొంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పాలమూరు జిల్లాలో కనిష్ట వర్షపాతం నమోదు అవుతుంది కనుక నదుల ద్వారా జిల్లాకు నీరు అందించడం తప్ప మరో మార్గం లే దన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ... పాలమూరు కు సంబంధించిన నీటి వనరులు వారికి ఉపయోగపడకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయమన్నరు. ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయడాన్ని సీఎం దృష్టికి తీసుకుపోతే జిరో కాలుష్యమని వ్యాఖినించారు అని అన్నారు. ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ మాట్లాడు తూ.. భారత ప్రభుత్వం ఆదివాసీలను అంతం చేయడానికి పంతం పట్టింది. అన్నారు. అటవీ సంపదను పెట్టుబడిదారులకు ధార దత్తం చేయడానికి కుట్రలు పన్నుతుందని అందులో భాగంగానే భారత ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం చేస్తు మానవ హనానికి పూనుకుందన్నారు. దేశంలో ఉన్న చెట్లను ధ్వంసం చేసి దాన్ని అభివృద్ధి నమోనాగా ప్రజల ముందు ఉంచుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ప్రతినిధులు రెహమాన్, రాంచంద్రయ్య, డి. చంద్రశేఖర్ డాక్టర్ బాబురావు, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఎన్. వేణుగోపాల్, రాజేంద్రబాబు. ఎం. రాఘవాచారి. కె. రవీంద్రనాథ్, కె. గోవర్ధన్, డి. జ్యోతి, డాక్టర్ జి. విజయ్ చంద్రశేకర్ శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పై మూడు పార్టీలు స్పష్టత ఇవ్వాలి

### తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్

**హైదరాబాద్:** రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు విధానం పై స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం విచారకరం అన్నారు. లాల్ బహుదూర్ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ లకు 42% శాతం రిజర్వేషన్స్ పై ప్రకటన చేస్తారని బీసీలు ఆశించారు.కానీ కనీసం స్థానిక బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ అధినాయకులు స్పందించకపోవడం శోచనీయం,మరొక వైపు బీజేపీ బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ఉదరగొట్టి కనీసం పార్టీ అధ్యక్ష పదవి కూడా ఇవ్వలేదు బీజేపీ నిజ స్వరూపం తెలిసిన బీసీ నాయకులు ఎవ్వరు కూడా బీజేపీని నమ్మలేదు, ఇకపై బీజేపీ పార్టీ పై బీసీలకు నమ్మకం లేదు. స్థానిక బీసీ రిజర్వేషన్ల సుప్రీంకోర్టువిధించిన 50 శాతం సీలింగు తీర్పు పై స్టే తెచ్చిన బీసీల మేధావి డా": పుంజల వినయ్ కుమార్ గారి స్టే ను సుప్రీం కోర్టులో విత్ డ్రా చేసుకొని వచ్చి కనీసం బీసీ రిజర్వేషన్ల కోసం అమలు పరచడానికి సాధించడానికి కనీసం ఒక్క అద్వకెట్ ను కూడా నియమించలేదు, నాటి




అధికార టి,ఆర్,ఎస్ ప్రభుత్వ పెద్దలు నేడు బీసీల కోసం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు 34శాతం ఉన్న స్థానిక రిజర్వేషన్లు కాస్తా 18శాతంగా పంచాయతీ ఎన్నికల్లో, జిల్లా పరిషత్, మండల పరిషత్తు మున్సిపల్ కార్పోరేషన్స్,ల్లో 22శాతానికి పరిమితం చేసి ఉన్న రిజర్వేషన్లలి సిస్టమ్ ను తుంగలో తొక్కి నేడు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్స్( టీఆరెస్) బీఆర్ఎస్ పార్టీ మొసలి కన్నీరు కార్చడం చాలా హాస్యాస్పదంగా ఉంది అన్నారు. బీసీ సమాజాని కి అపారమైన నష్టం వాటిల్లిందని ఎందరో ఉత్సహవంతులైన బీసీ నాయకులు స్థానిక సంస్థల్లో నష్టపోయారు అని ఆయన మాట్లాడుతూ అన్నారులి ఈ కార్యక్రమంలో మేకపోతుల నరేందర్ గౌడ్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దాసరి మూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు,మట్టా రాజు యాదవ్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు,పొగుల సైదులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అన్నగౌడ్ నారగౌడ్, రాజగౌడ్, లవ కుమార్ ముషీరాబాద్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సంజూ శాంసన్‌కు జాక్‌పాట్

## రికార్డు ధర పలికిన స్టార్ బ్యాటర్

టీమిండియా వికెట్ కీపర్, ఓపెనర్ సంజూ శాంసన్ రికార్డు ధర పలికాడు. సగం బిడ్డింగ్ మొత్తాన్ని కేవలం ఈ స్టార్ బ్యాటర్ కోసమే వెచ్చించిందో ఫ్రాంచైజీ. అతడ్ని రూ.26.8 లక్షల ధర చెల్లించి సొంతం చేసుకుంది. కోట్లు పలికే సంజూకు ఇంత తక్కువ అమౌంట్ దక్కితే రికార్డు ఎలా అయిందనేగా మీ సందేహం.. అక్కడికే వస్తున్నాం. ఇది కేరళ క్రికెట్ లీగ్‌లో చోటుచేసుకుంది. ఇప్పుడు మన దేశంలో చాలా రాష్ట్రాల్లో పొట్టి ఫార్మాట్‌లో స్థానికంగా లీగ్స్ పెడుతున్నారు. ఈ క్రమంలోనే నిర్వహిస్తున్న కేరళ క్రికెట్ లీగ్‌కు సంబంధించిన ఆక్షన్ తాజాగా జరిగింది. ఇందులో శాంసన్ అత్యధిక ధరకు అమ్ముడుబోయాడు.సంజూ కోసం సగం డబ్బు..!కొచ్చి బ్లూ టైగర్స్ జట్టు రూ.26.8 లక్షల ధరకు సంజూ శాంసన్‌ను సొంతం చేసుకుంది. లీగ్ చరిత్రలో అత్యధిక ధరకు అమ్ముడుబోయిన ఆటగాడిగా సంజూ చరిత్ర సృష్టించాడు. గతంలో ఎంఎస్ అఖిల్ (రూ.7.4 లక్షలు-త్రివేండ్రం రాయల్స్) పేరిట ఉన్న రికార్డును సంజూ చెరిపేశాడు. కాగా, కేరళ క్రికెట్ లీగ్ వేలంలో ప్రతి జట్టు రూ.50 లక్షల వరకు ఖర్చు చేయాలని నిర్ణయించారు. అయితే కొచ్చి బ్లూ టైగర్స్ తమ పర్స్‌లోని సగం కంటే ఎక్కువ మొత్తాన్ని కేవలం సంజూ కోసమే ఖర్చు చేసేసింది. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో ఆడుతూ కోట్లు గడిస్తున్న సంజూకు ఇది చాలా తక్కువ మొత్తమే కావొచ్చు. కానీ ఆడుతున్నది రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కాబట్టి అక్కడ మరో రికార్డును సృష్టించడంపై అతడి ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సూపర్ రికార్డ్ అని అంటున్నారు. ఇకపోతే, వచ్చే ఐపీఎల్‌లో రాజస్థాన్ నుంచి చెన్నైకి సంజూ మారతాడని రూమర్స్ వస్తున్నాయి. సీఎస్‌కే అతడి కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని వినిపిస్తోంది.




# భారీ ఆధిక్యం దిశగా




**-ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 407 ఆలౌట్**
**- స్మిత్, బ్రూక్ శతక జోరు**
**- సిరాజ్‌కు ఆరు వికెట్లు**

**బర్మింగ్‌హామ్:** ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత్ భారీ ఆధిక్యం దిశగా సాగుతున్నది. ఆట మూడో రోజు ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులకు ఆలౌట్ చేసిన గిల్ సేన.. 180 పరుగుల భారీ ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 64 రన్స్ చేయడంతో గిల్ సేన ఆధిక్యం 244కు చేరింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ యువ బ్యాటర్లు జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు), హ్యారీ బ్రూక్ (234 బంతుల్లో 158, 17 ఫోర్లు, 1 సిక్స్) రికార్డుస్థాయిలో త్రిశతక భాగస్వామ్యంతో వీరవిహారం చేసి ఆ జట్టును ఆదుకున్నారు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ (6/70) ఆరు వికెట్లతో విజృంభించగా ఆకాశ్ దీప్ (4/88) నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఇక రెండో జైస్వాల్ (28) త్వరగానే నిష్క్రమించినా రాహుల్ (28 నాటౌట్), కరుణ్ (7 నాటౌట్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. నాలుగో రోజు భారత బ్యాటర్లు.. స్టోక్స్ సేన ఎదుట ఏ మేరకు లక్ష్యాన్ని నిర్దేశిస్తారనేదానిపై మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది.స్మిత్, బ్రూక్.. 'బజ్‌బాల్' దూకుడు 84/5.. మూడో రోజు ఉదయం ఆట ఆరంభమయ్యాక ఈ స్థితిలో ఉన్న ఇంగ్లండ్.. రెండు సెషన్ల పూర్తి ఆట ముగిసేసరికి 385/5కి చేరిందంటే అది అద్భుతమే! జీవం లేని బర్మింగ్‌హామ్ పిచ్‌పై యువ బ్యాటర్లు స్మిత్, బ్రూక్ ద్వయం భారత బౌలర్ల సహనానికి పరీక్షపెడుతూ ఏకంగా త్రిశతక భాగస్వామ్యంతో అదరగొట్టింది. మూడో రోజు సిరాజ్ వేసిన రెండో ఓవర్లోనే ఇంగ్లండ్.. వరుస బంతుల్లో రూట్ (22), స్టోక్స్ (0) వికెట్లను కోల్పోయినా ఆ జట్టు దూకుడు ఏమాత్రం తగ్గలేదు. కీలక బ్యాటర్లను ఔట్ చేసిన ఆనందం గిల్ సేనకు ఎంతోసేపు మిగల్లేదు. ఆరో స్థానంలో వచ్చిన స్మిత్.. బ్రూక్‌తో కలిసి భారత బౌలర్లను ఆటాడుకున్నాడు.అతడు టీ20 తరహాలో చెలరేగిపోవడంతో తొలి సెషన్‌లో ఇంగ్లండ్.. 27 ఓవర్లలోనే ఏకంగా 6.37 రన్‌రేట్‌తో 172 రన్స్ సాధించిందంటే ఆ జట్టు దూకుడు ఏ విధంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీగా మలిచిన స్మిత్.. 'బజ్‌బాల్' ఆటతీరుతో ఓవర్‌కు ఓ బౌండరీకి తగ్గకుండా భారత బౌలర్లను శిక్షించాడు.బ్రూక్ కాస్త నెమ్మదించినా బాదే బాధ్యతను భుజానికెత్తుకున్న స్మిత్.. ప్రసిద్ధ్ వేసిన 32వ ఓవర్లో 4, 6, 4, 4, 4 తో 23 పరుగులు పిండుకున్నాడు. 43 బంతుల్లోనే అర్ధ శతకాన్ని పూర్తిచేసిన అతడు.. ఆ తర్వాత శతకానికి చేరడానికి తీసుకున్నది 37 బంతులే. ఈ జోడీని విడదీయడానికి గిల్.. పదే పదే బౌలర్లను మార్చినా ఫలితం శూన్యం. జడ్డూ బౌలింగ్‌లో రెండు బౌండరీలతో 80 బంతుల్లోనే స్మిత్ టెస్టుల్లో రెండో శతకాన్ని నమోదుచేశాడు. మరో ఎండ్‌లో బ్రూక్ సైతం.. హాఫ్ సెంచరీ తర్వాత తన సహజశైలికి మారడంతో భారత బౌలర్లకు నిరాశ తప్పలేదు.జోరు తగ్గినా..లంచ్ తర్వాత ప్రసిద్ధ్ వేసిన 51వ ఓవర్లో చివరి బంతిని బౌండరీకి తరలించిన బ్రూక్.. లీడ్స్‌లో తృటిలో చేజారిన శతకాన్ని బర్మింగ్‌హామ్‌లో సాధించాడు. టెస్టుల్లో అతడికి ఇది 9వ సెంచరీ. అయితే తొలి సెషన్‌లో వీరవిహారం చేసిన ఈ జోడీ.. రెండో సెషన్‌లో కాస్త నెమ్మదించినా పరుగుల వేటను మాత్రం ఆపలేదు. సిరాజ్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన స్మిత్.. 150 పరుగుల మార్కును అందుకున్నాడు.కొరత తీర్చిన కొత్త బంతిక్రీజులో పాతుకుపోయి అప్పటికే 300o భాగస్వామ్యం నమోదుచేసిన బ్రూక్-స్మిత్ జోడీ ద్విశతకాల దిశగా సాగుతున్న వేళ 81వ ఓవర్లో తీసుకున్న కొత్త బంతి భారత్‌కు ఊరటనిచ్చింది. 83వ ఓవర్లో ఆకాశ్.. బ్రూక్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో 303 పరుగుల రికార్డు భాగస్వామ్యానికి తెరపడింది. వోక్స్ (5) సైతం ఆకాశ్ బౌలింగ్‌లో స్లిప్స్‌లో కరుణ్ చేతికి చిక్కాడు. సిరాజ్ లోయరార్డర్ పనిపట్టాడు. కార్స్ (0)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న ఈ హైదరాబాదీ పేసర్.. టంగ్‌నూ పెవిలియన్‌కు పంపి ఐదు వికెట్ల ఘనతను సాధించాడు. బషీర్‌నూ క్లీన్‌బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ జట్టు చివరి ఐదు వికెట్లను 7.2 ఓవర్లలో 20 పరుగుల వ్యవధిలో కోల్పోయింది.సంక్షిప్త స్కోర్లుభారత్ తొలి ఇన్నింగ్స్: 587బీ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 89.3 ఓవర్లలో 407 ఆలౌట్ (స్మిత్ 184లి, బ్రూక్ 158, సిరాజ్ 6/70, ఆకాశ్ 4/88 )భారత్ రెండో ఇన్నింగ్స్: 13 ఓవర్లలో 64/1 (జైస్వాల్ 28, రాహుల్ 28లి, టంగ్ 1/12)

# భారత్ ఒలింపిక్ ఆశలు నెరవేరేనా

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్.. ప్రపంచ దేశాలన్నీ ఒక్క చోట చేరే అద్భుతమైన క్రీడా సంగ్రామం! విశ్వక్రీడలకు కనీసం ఒక్కసారైనా ఆతిథ్యవివ్వాలని ఆశించే దేశాలు కోకొల్లలు. అందుకు భారత్ అతీతం కాదు. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నది. కానీ మన ముందరి కాళ్లకు బంధం పడుతున్నది. ఆతిథ్యమిచ్చేం దుకు అన్ని రకాల వనరులున్నా.. కొన్ని కారణా లు మనల్ని వెనకకు నెట్టివేస్తు న్నాయి. ముఖ్య ంగా భారత ఒలింపిక్ అసోసియే షన్(ఐవో ఏ)లో అంతర్గత విభేధాలు.. డోపింగ్ జాఢ్యం అథ్లెట్లను నీడలా వెంటాడుతుండగా ఒలింపి క్స్‌లో మన ప్రదర్శన నానాటికీ తీసికట్టు అన్నట ్లు తయారవుతున్నది.ముఖ్యంగా ఈ మూడు కారణాలు భారత్.. ఒలింపిక్ ఆతిథ్య ఆశలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తున్నాయి. స్విట్జర్లాండ్‌లోని లాసానెలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) సమావే శాల్లో ఐవోఏ చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు తెలిసింది. 2036 ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్‌ను ప్రధాన నగరంగా పేర్కొన్న భారత్ తరఫున ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉషతో పాటు గుజరాత్ క్రీడాశాఖ మంత్రి హర్ష్ సంఘ్వీ, క్రీడా, ఐవోఏ ఉన్నతాధికారులు ఈ కీలక భేటీలో పాల్గొన్నారు.ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు భారత్‌కు ఉన్న అవకాశాలను ఐవోసీకి వివరించారు. అయితే ఐవోఏ ప్రయత్నాలపై ఐవోసీ ఒక రకంగా నీళ్లు చల్లినట్లు తెలిసింది.




ముఖ్యంగా ఐవోఏలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు వెంటనే ముగింపు పలుకాలని స్పష్టం చేసింది. అధ్యక్షురాలు, పాలకవర్గ సభ్యులకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఐవోఏ కొనసాగుతున్నది. ఈ కారణంగా ఒలింపిక్ అభివృద్ధి నిధులను ఆపేసిన ఐవోసీ వీటికి ఫుల్‌స్టాప్ పెడితేనే తమ నుంచి ఆర్థిక మద్దతు ఉంటుందని పేర్కొంది. దీనికి తోడు డోపింగ్ భూతం దయ్యంలా వేధిస్తున్నది. ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నా..అథ్లెట్లు డోపింగ్‌లో పట్టుబడుతూనే ఉన్నారు.డోపింగ్ నియంత్రణలో ఐవోఏ తీసుకుంటున్న చర్యలపై ఐవోసీ తీవ్ర అసంతృప్తితో ఉంది. మరీ ముఖ్యంగా అథ్లెటిక్స్‌లో డోపింగ్ కేసుల విషయంలో కెన్యా తర్వాత భారత్ రెండో స్థానంలో కొనసాగుతున్నది. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే దేశం పతకాల సాధనలో ముందుండాలని ఐవోసీ తెలిపింది. పారిస్ ఒలింపిక్స్‌లో 6 పతకాలతో 71వ స్థానంలో నిలిచిన భారత్ ఇంకా మెరుగుపడాల్సిన అవసరాన్ని ఐవోసీ నొక్కి చెప్పింది. ఇన్ని కారణాల మధ్య విశ్వక్రీడల నిర్వహణ కలను భారత్ సాకారం చేసుకుంటుందా అన్నది ప్రశ్నగానే మిగిలింది.

# డెట్ కన్సాలిడేషన్ - లోన్ రీస్ట్రక్చరింగ్ వీటిలో ఏది మంచిది

ప్రస్తుతం భారత్‌లో లక్షలాది మంది మధ్య తరగతి కుటుంబాలు అధిక రుణభారంతో ఇబ్బంది పడుతున్నాయి. ఖర్చులు పెరగడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, క్రెడిట్ సులభంగా లభించడం వంటి అనేక అంశాల వల్ల చాలా మంది నెలకు ఒకటి కంటే ఎక్కువ చెల్లించాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో రుణాలను తీర్చలేక డిఫాల్ట్ అవుతున్నారు కూడా.ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ప్రకారం 2024లో క్రెడిట్ కార్డులపై నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ 28 శాతం పెరిగి రూ. 6,742 కోట్లకు చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో రెండు ప్రధాన ఆర్థిక వ్యూహాలను పాటించడం ద్వారా ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వాటిలో ఒకటి డెట్ కన్సాలిడేషన్ రెండోది లోన్ రీస్ట్రక్చరింగ్ ఇవి రెండూ రుణ భారం తగ్గించేందుకు ఉపయోగపడతాయి. అది ఎలా అనేది ఇక్కడ తెలుసుకుందాం.డెట్ కన్సాలిడేషన్ అంటే ఏంటి? డెట్ కన్సాలిడేషన్ అనేది మీరు తీసుకున్న వివిధ రకాల రుణాలను ఒకే రుణంగా కలిపుకునే ప్రక్రియ. ఉదాహరణకు క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్లు, ఇతర చిన్న రుణాలు కలిపి ఒక పెద్ద లోన్ తీసుకుని వాటన్నింటినీ క్లియర్ చేస్తారు. తద్వారా మిగతా అన్ని %జువీ×%లు తొలగిపోయి ఒక్కటి మాత్రమే ఉండటం వల్ల మీకు గందరగోళం తక్కువగా ఉంటుంది. ఈ విధంగా తీసుకునే




కొత్త లోన్ చాలా సందర్భాల్లో తక్కువ వడ్డీ రేటుతో లేదా ఎక్కువ కాలపరిమితితో ఉంటుంది.మీ క్రెడిట్ స్కోరు కూడా..ఇది నెలవారీ చెల్లింపులను తగ్గిస్తుంది. ఉదాహరణకు క్రెడిట్ కార్డు వడ్డీ రేటు వార్షికంగా 30% నుంచి 48% వరకు ఉంటుంది. అయితే పర్సనల్ లోన్ వడ్డీ రేటు 11% నుంచి 22% మధ్య ఉండొచ్చు. కానీ కన్సాలిడేషన్ ద్వారా ఈ అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణంతో బదిలీ చేయడం వల్ల మీరు ఎక్కువ మొత్తాన్ని ఆదా చేసుకోవచ్చు. అయితే ఇది ప్రయోజనకరంగా ఉండటానికి మీకు స్థిరమైన ఆదాయం, మంచి క్రెడిట్ స్కోరు ఉండాలి. ఈ పద్ధతిని అనుసరించిన తర్వాత కూడా మీరు డిసిప్లిన్‌తో చెల్లింపులు కొనసాగిస్తే మీ క్రెడిట్ స్కోరు కూడా మెరుగవుతుంది. కానీ, వ్యయ నియంత్రణ లేకుండా మళ్లీ అధిక రుణాలను తీసుకుంటే, మళ్లీ పాత పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల దీర్ఘకాలిక ప్రభావాలు ఉండొచ్చు. రీస్ట్రక్చర్ చేసిన రుణాలు మీ క్రెడిట్ రిపోర్టులో రికార్డవుతాయి. తద్వారా భవిష్యత్తులో మీరు రుణాలు తీసుకోవాలంటే ప్రభావం పడుతుంది. మీరు ఉద్యోగం కోల్పోవడం,

# 2ఏళ్లలో రూ. 36,671 కోట్ల అక్రమార్జన

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూప్ మన మార్కెట్ వ్యవస్థను తెలివిగా బురిడీ కొట్టించి వేల కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జించిందని క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గుర్తించింది. అందుకుగాను, జేన్ స్ట్రీట్ గ్రూప్‌ను సెక్యూరిటీ మార్కెట్ నుంచి నిషేధించిన సెబీ.. రూ.4,843 కోట్ల అక్రమ లాభాలను తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఇప్పటివరకు మార్కెట్ సంస్థ నుంచి సెబీ జప్తు చేసుకోనున్న అతిపెద్ద మొత్తమిదే.రెండు వ్యూహాలతో మోసంఅధిక లావాదేవీలు జరిగే బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ సూచీల స్థాయిలను కృత్రిమంగా పెంచడం లేదా తగ్గించడం ద్వారా జేన్ స్ట్రీట్ గ్రూప్ ఈ భారీ మోసానికి పాల్పడిందని సెబీ గుర్తించింది. ప్రధానంగా ఈ రెండు సూచీ ఆప్షన్స్ ట్రేడింగ్ ద్వారా రూ.36,671 కోట్లు పోగేసింది. 2023 జనవరి నుంచి 2025 మార్చి మధ్య కాలంలో డెరివేటివ్ కాంట్రాక్టులకు సంబంధించి 21 ఎక్స్‌పైరీ (గడువు) తేదీల్లో ఈ గ్రూప్ తన చేతివాటాన్ని ప్రదర్శించిందని నియంత్రణ మండలి దర్యాప్తులో వెల్లడైంది. ఆ గడువు తేదీల్లో సూచీల గమనాన్ని ప్రభావితం చేసి ఆప్షన్స్ మార్కెట్లో పొజిషన్ల ద్వారా భారీగా గడించేందుకు ఈ గ్రూప్ కంపెనీలు క్యాష్,




ఫ్యూచర్స్ మార్కెట్లో భారీ ఎత్తున లావాదేవీలు నెరిపాయంటోంది. ఇందుకోసం జేన్ స్ట్రీట్ రెండు వ్యూహాలను ఎంచుకుంది. 1. ఇంట్రాడే ఇండెక్స్ మ్యానిపులేషన్ స్ట్రాటజీ. 2. మార్కింగ్ ది క్లోజింగ్ స్ట్రాటజీ.ఇంట్రాడే ఇండెక్స్ మ్యానిపులేషన్ స్ట్రాటజీఉదయం సెషన్‌లో బ్యాంక్ నిఫ్టీ సూచీ నమోదిత షేర్లు, వాటి ఫ్యూచర్స్‌లో పెద్దఎత్తున కొనుగోళ్లు జరపడం ద్వారా కృత్రిమంగా వాటి ధరలతోపాటు వాటికి గిరాకీ పెంచడం. ఉద యం కొనుగోలు చేసిన షేర్లు, ఫ్యూచర్స్‌లో మధ్యాహ్నం సెషన్ నుంచి ఉన్నఫళంగా అమ్మకాలకు పాల్పడటం ద్వారా వాటి ధరలను ఒక్కసారిగా తగ్గించడం చేసింది. తద్వారా జేన్ స్ట్రీట్ అప్పటికే తీసుకున్న ఇండెక్స్ ఆప్షన్స్ పొజిషన్ల ద్వారా భారీగా లాభం గడించింది.మార్కింగ్ ది క్లోజింగ్ స్ట్రాటజీ డెరివేటివ్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ తేదీ నాడు చివరి రెండు గంటల ట్రేడింగ్‌లో పెద్దఎత్తున కొనుగోలు లేదా విక్రయం ద్వారా సూచీల గమనాన్ని ఒక్కసారిగా మార్చడం ద్వారా జేన్ స్ట్రీట్ షార్ట్ కాల్ లేదా లాంగ్ పుట్ పొజిషన్ల ద్వారా లబ్ధి పొందినట్లు సెబీ గుర్తించింది .ఇండెక్స్ ఆప్షన్స్‌లో రూ.44,358 కోట్ల లాభంపై రెండు వ్యూహాలను అనుసరించి జేన్ స్ట్రీట్.. ఇండెక్స్ ఆప్షన్ ట్రేడింగ్ ద్వారా రెండేళ్లకు పైగా కాలంలో రూ.44,358 కోట్లు ఆర్జించింది. ఇంత భారీ స్థాయిలో గడించేందుకు స్టాక్స్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, క్యాష్ మార్కెట్లో రూ.288 కోట్లు నష్టపోవాల్సి వచ్చింది. అంటే, నికరంగా రూ.36,671 కోట్లు గడించింది.సెబీ చేపట్టిన చర్యలివి..శుక్రవారం జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం.. జేన్‌స్ట్రీట్ గ్రూప్‌నకు చెందిన జేఎస్ఐ (జేన్ స్ట్రీట్ ఇండియా) ఇన్వెస్ట్‌మెంట్స్, జేఎస్ఐ2 ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ పీటీఈ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఏషియా ట్రేడింగ్ సంస్థలను సెక్యూరిటీస్ మార్కెట్ లావాదేవీల నుంచి తదుపరి ఆదేశాలిచ్చే వరకు నిషేధం విధించింది. అలాగే, ఈ కంపెనీలపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ నిషేధ కాలంలో జేన్ స్ట్రీట్ కంపెనీలు మన మార్కెట్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా షేర్ల కొనుగోలు, విక్రయాలు లేదా ఇతరకార్యకలాపాలకునెరిపేందుకు వీలుండదు.

# ఒడుదుడుకుల్లోనూ లాభాలొచ్చాయ్.

ముంబై: స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతం ట్రేడింగ్‌లో ఆద్యంతం తీవ్ర ఊగిసలాటలకు లోనైనప్పటికీ, చివర్లో బ్యాంకింగ్ సహా ఇతర బ్లూచిప్ షేర్లలో కొనుగోళ్లతో లాభాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 193.42 పాయింట్ల వృద్ధితో 83,432.89 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 83,477.86 వద్ద గరిష్ఠాన్ని, 83,015.83 వద్ద కనిష్ఠ స్థాయిని నమోదు చేసిన సూచీ.. రోజంతా 462 పాయింట్ల శ్రేణిలో ఊగిసలాడింది. నిఫ్టీ విషయానికొస్తే, 55.70 పాయింట్ల లాభం తో



25,461 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 20 రాణించగా.. బజాజ్ ఫైనాన్స్ 1.60 శాతం పెరిగి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది.బ్రోకరేజీ షేర్లు డౌన్‌జేన్ స్ట్రీట్ వివాదం నేపథ్యంలో స్టాక్ బ్రోకింగ్, ఎక్స్ఛేంజ్‌లు, డిపాజిటరీ సంస్థల షేర్లు నష్టాల్లో ముగిశాయి. బ్రోకరేజీ సేవల కంపెనీల్లో నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ స్టాక్ 11.26 శాతం క్షీణించగా.. ఏంజిల్ వన్ 5.94 శాతం నష్టపోయింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ బీఎస్ఈ షేరు సైతం 6.42 శాతం పతనమైంది. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సీడీఎస్ఎల్) స్టాక్ 2.29 శాతం నష్టపోయింది.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీలీల-కార్తీక్ ఆర్యన్ డేటింగ్ రూమర్స్.



టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు "పెళ్లి సంద%ణ%" సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రం తర్వాత 'ధమాకా' సినిమాలో రవితేజతో కలిసి నటించగా, ఆ చిత్రం మంచి హిట్ కావడం ఈ అమ్మడికి బిగ్ బ్రేక్‌గా మారింది. అప్పటి నుంచి హిట్స్, ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా వరుస సినిమాలతో దూసుకుపోతుంది.. ఇప్పుడు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందిపుచ్చుకుంటోంది. తాజాగా హిందీ హీరో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి నటిస్తున్న సినిమాతో పాటు.. వారి మధ్య పెరుగుతున్న సానిహిత్యంపై మళ్ళీ చర్చ మొదలైంది. షూటింగ్ సమయంలోనే వీరిద్దరి మధ్య బాండింగ్ మొదలైందని టాక్. దీనిపై ఇద్దరూ స్పందించకపోయినా, వీరిద్దరూ తరచూ పార్టీల్లో, పబ్లిక్ ప్లేస్‌ల్లో కనిపిస్తుండటంతో రూమర్స్ కు మరింత బలం చేకూరుతోంది.అంతేకాదు, ఇటీవల కార్తీక్ తల్లి ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. "మా ఇంటికి కోడలిగా వచ్చే అమ్మాయి డాక్టర్ అయి ఉండాలి" అని చెప్పడం, ఇప్పటికే ఎంబీబీఎస్ చదువుతోన్న శ్రీలీలను ఉద్దేశించే చేసి ఉంటుందని ముంబయి బీటౌన్ లో చర్చ నడుస్తోంది.ఇదిలా ఉండగా, ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ రెస్టారెంట్ బయట శ్రీలీల, కార్తీక్ ఆర్యన్ కలిసి కనిపించిన వీడియో వైరల్ అవుతోంది. మరోసారి వీరి డేటింగ్ గాసిప్స్ తెరపైకి రావడానికి ఇది బలమైన కారణంగా చెబుతున్నారు. చూస్తుంటే ఈ జంట త్వరలో పెళ్లి బంధంతో ఒక్కటైన ఆశ్చర్యపోనక్కర్లేదు అంటున్నారు.ఇక శ్రీలీల కెరీర్‌పై ఓ లుక్కేస్తే%ొ% ఇటీవల 'రాబిన్ హుడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు ఇప్పుడు రవితేజతో 'మాస్ జాతర', పవన్ కళ్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్ సింగ్', కిరీటి రెడ్డితో 'జూనియర్' సినిమాల్లో బిజీగా ఉంది. అలాగే బాలీవుడ్‌లో కూడా అడపాదడపా సినిమాలు చేస్తుంది. అయితే శ్రీలీల , కిరీటీ జంటగా వారాహి చలన చిత్రం బ్యానర్ మీద సాయి కొర్రపాటి నిర్మించిన చిత్రం ' జూనియర్ ' నుండి వైరల్ వయ్యారి అనే పాట విడుదల కాగా, ఇది సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఈ మూవీకి రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. ఈ సినిమాతో గాలి వారసుడు కిరీటీ తెరపైకి హీరోగా రాబోతోన్నారు. దేవీ శ్రీ ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో మూవీకి సంగీతం అందిస్తున్నారు.

# తనపై వచ్చిన వార్తలని ఖండించిన రకుల్ భర్త



బాలీవుడ్ ప్రొడ్యూసర్, నటి రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ తన ఆర్థిక పరిస్థితి గురించి వస్తున్న రూమర్లని ఖండించారు. అతని తాజా చిత్రం 'బడే మియా ఛోటే మియా' బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమవడంతో, జాకీ దివాలా తీశారనే ప్రచారం జోరుగా సాగింది. దివాలా తీశారని, అప్పుల్లో ఉన్నానని ప్రచారం జరిగింది. తినడానికి డబ్బుల్లేవని, జుహూలోని తన ఆఫీసును అమ్మేశారంటూ సోషల్ మీడియాలో వార్తలు షికార్లు చేస్తున్నాయి. ఈ ప్రచారాలపై స్పందించిన జాకీ, నేను దివాలా తీశానని, దేశం వదిలి పారిపోయానని, తినడానికి డబ్బుల్లేవంటూ ప్రచారం చేశారు. ఈ రూమర్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో నాకు తెలియదు. కానీ, నా ఆఫీసును నేను అమ్మినట్టు ప్రచారం జరిగింది. నిజానికి నేను అదే ఆఫీసును మళ్లీ కొనుగోలు చేశాను అని చెప్పారు.'బడే మియా ఛోటే మియా' విషయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై జాకీ ఓపెన్‌గా మాట్లాడారు. ఈ సినిమా విషయంలో అలీ అబ్బాస్ జాఫర్‌కి డైరెక్షన్ ఇవ్వడమే ఒక పొరపాటు అని నేను భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చారు. రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా కేవలం రూ. 102 కోట్లు మాత్రమే వసూలు చేయడం వల్ల, జాకీ ఆర్థికంగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం తన ఆస్తులు తాకట్టు పెట్టాల్సి వచ్చిందని కూడా ఆయన గతంలో పేర్కొన్నారు.ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్‌తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా వంటి ప్రముఖులు నటించినా, చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది.అయితే ఈ పరిస్థితుల్లో ఎవరినీ నిందించాలని అనుకోవడం లేదు. ఇది కూడా జీవితంలో ఓ పాఠమే అని జాకీ స్పష్టం చేశారు. సినిమా వసూళ్ల గురించి గతంలో మాట్లాడిన ఆయన, బాక్సాఫీస్ వద్ద మా చిత్రం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కంటే తక్కువే రాబట్టింది. ఈ క్రమంలో మేము పడిన బాధ ఎవరికీ అర్థం కాదు. ఈ చిత్రాన్ని నిర్మించడానికి మా ఆస్తులను కూడా తాకట్టు పెట్టాం అని చెప్పుకొచ్చారు. అయితే, ఇప్పుడు ఈ విషయాలు చెప్పడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని కూడా జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతోనే సినిమా తీశామని, కానీ ఆ చేరుకోలేకపోయామంటూచాలా బాధపడ్డారు.

# 3 బి.హెచ్.కె సినిమా రివ్యూ..
## సిద్ధార్థ్ కొత్త మువీ మెప్పించిందా.?




సినిమా పేరు : 3 బి.హెచ్.కె తారాగణం: సిద్ధార్, శరత్‌కుమార్, దేవయాని..దర్శకత్వం: శ్రీగణేశ్ నిర్మాత: అరుణ్ విశ్వసిద్ధార్థ్ నటించిన సినిమాలు ఈ మధ్య పెద్దగా ఆడకపోయినా.. తను చేసే సినిమాలు కాన్సెప్ట్ ఓరియంటెడ్‌గా ఉంటాయనే నమ్మకంతో 33 బి.హెచ్.కె సినిమా కోసం ఓ తరహా ఆడియన్స్ ఎదురుచూశారు. పైగా టైటిల్ కూడా సినిమాపై ఆసక్తి పెరగడానికి ఓ కారణం అని చెప్పొచ్చు. మరి ఈ సినిమా చూడాలని ఎదురు చూసిన ప్రేక్షకులకు 33 బి.హెచ్.కె ఎలాంటి అనుభవాన్నిచ్చింది? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ముందు కథలోకి వెళ్లాలి.కథజవాసుదేవన్(శరత్‌కుమార్) ఓ మధ్య తరగతి వ్యక్తి. భార్య ఇద్దరు పిల్లలు.. ఇదే అతని జీవితం. సొంతిల్లు కట్టుకోవాలనేది అతని కుటుంబం యాంబిషన్. కానీ అనుకోకుండా ఎదురయ్యే అవసరాలు, పిల్లలు ఎదిగే కొలదీ ఎదురయ్యే బాధ్యతలు వాసుదేవన్ ని ఓ ఇంటివాణ్ని కాకుండా చేశాయి. సొంతింటి కల తీరకముందే వాసుదేవన్ వృద్ధాప్యంలోకి అడుగుపెట్టాడు. తండ్రి కలను నెరవేర్చే బాధ్యతను కొడుకు ప్రభు (సిద్ధార్థ్) తీసుకున్నాడు. విద్యార్థిగా అవాంతరాలన్నింటినీ అధిగమించి విద్యను పూర్తి చేసిన ప్రభు, ఎలాగోలా ఓ ఉద్యోగాన్ని సంపాదిస్తాడు. మరి ప్రభు అయినా తండ్రి కలను నిజం చేశాడా? సొంతింటి కలను నిజం చేసే క్రమంలో ఈ కుటుంబానికి ఎదురైన అనుభవాలేంటి? అనేది మిగతా కథ.విశ్లేషణజసొంత ఇంటికల నిజం ఆరాటం ఈ సినిమా. 37ఏండ్ల క్రితం అచ్చు ఇదే కథతో విస్తు దర్శకత్వంలో 'ఇల్లు ఇల్లాలు పిల్లలు' అనే సినిమా వచ్చింది. ఇలాంటి కథలను వినోదాత్మకంగా చెప్పడం నిజంగా కత్తిమీద సామే. ఎందుకంటే.. కష్టాలు కడగళ్లను చూసేందుకు ప్రస్తుతం ప్రేక్షకులు ఇష్టపడటం లేదు. రెండున్నర గంటల పాటు హాయిగా నవ్వుకొని వెళ్లిపోతే ఆడియన్స్ సినిమాలకు వస్తున్నారు. కథలో సీరియస్‌నెస్ ఉన్నా.. నడకలో వినోదం ఉండాలి. అప్పుడే ఇలాంటి సినిమాలు ఆడతాయి. ఈ విషయంలో దర్శకుడు శ్రీగణేశ్ కాస్త తడబడ్డాడనే చెప్పొచ్చు. దానికి తోడు సినిమా కూడా చాలా స్లోగా సాగింది. కానీ దర్శకుడు ఎంచుకున్న కాన్సెప్ట్ మాత్రం చాలా మంచి కాన్సెప్ట్. మధ్య తరగతి జీవితాలను అర్థంపట్టే విధంగా సన్నివేశాలను రాసుకోవడంలో దర్శకుడు కొంతమేర సక్సెస్ అయ్యాడు. ప్రతి ఒక్కరూ తమ జీవితాలను గుర్తుచేసుకునేలా కొన్ని సన్నివేశాలున్నాయి. ఎవరెవరు ఎలా చేశారు?ఈ సినిమాలో మధ్య తరగతి తండ్రిగా శరత్‌కుమార్ చాలా గొప్పగా నటించారు. కళ్లతోనే అద్భుతమైన హావభావాలను పలికించారాయన. వయసు తగ్గ పాత్ర కావడంతో పాత్రలో జీవించారు శరత్‌కుమార్. అలాగే దేవయాని కూడా ఉన్నంతలో చక్కగా నటించారు. ఇక సిద్ధార్థ్ అభినయం ఈ సినిమాకు ప్రధానబలం. తను కోరుకున్న చదువు, తను అనుకున్న జీవితం ఏదీ తనకు దక్కపోవడంతో మానసికంగా నలిగిపోయే ఓ సామన్య యువకుడిగా ఆయన చూపించిన నటన నిజంగా అభినందనీయం. పాత్రలోని సంఘర్షణలను అనుభవిస్తూ సిద్ధార్థ్ అభినయించారు. ఇంకా చెల్లెలుగా నటించిన మేతా రఘునాథ్, కథానాయికగా నటించిన చైత్ర ఆచార్ అభినయం కూడా బావుందిసాంకేతికంగాదర్శకుడు రాసుకున్న కథ పాతదే. కథనం మాత్రం కొత్తగా ఉంది. అయితే దాన్ని కాస్తంత వినోదాత్మకంగా తీస్తే ఇంకా బావుండేది. ఈ సినిమా విషయంలో అభినందించవలసినది కెమెరా. జితిన్ స్టానిస్లాస్ కెమెరా పనితనం చాలా నాచురల్‌గా ఉంది. లైటింగ్ కూడా ఎంత అవసరమో అంతే వాడారాయన. దాంతో తెర వాస్తవానికి అద్దం పట్టినట్టు కనిపించింది. అమృత రామ్‌నాథ్ నేపథ్యసంగీతం బావుంది. ఎడిటర్ గణేశ్ శివ తన పని సరిగ్గా చేయలేదేమో అనిపించింది. అతను చేయాల్సిన పని ఇంకా చాలానే ఉంది. మొత్తంగా 3 మంచి సినిమా. ఓ తరహా ప్రేక్షకులకు నచ్చే సినిమా. కుటుంబ కథలను ఇష్టపడే వారికి ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుంది.బలాలునటీనటుల నటన, కెమెరా, నేపథ్య సంగీతంబలహీనతలుకథ, కథనం, ఎడిటింగ్.రేటింగ్2.5/5

# థియేటర్‌లో డబ్బుల వర్షం.. సినిమా చూడడానికి వచ్చిన వారికి ఐ ఫోన్ గిఫ్ట్..నిర్మాత బంపర్ ఆఫర్




ప్రేక్షకులని థియేటర్‌కి రప్పించేందుకు ఒక్కొక్కరు ఒక్కో ప్లాన్ వేస్తుంటారు. అవి కొన్నిసార్లు వర్కవుట్ అవుతాయి, కొన్ని సార్లు కావు. అయితే యూత్‌ను లక్ష్యంగా చేసుకుని తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'వర్జిన్ బాయ్స్' జూలై 11న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో వర్జిన్ మూవీ ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత రాజా దారపునేని మాట్లాడుతూ, జూలై 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు సినిమా చూసేందుకు థియేటర్లకు వచ్చే ప్రేక్షకులకు ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల్లో సినిమా చూసే ప్రేక్షకుల్లో 11 మంది అదృష్టవంతులకు ఐఫోన్‌లు బహుమతిగా ఇవ్వనున్నట్లు చెప్పుకొచ్చారు. అంతే కాదు, కొన్ని థియేటర్లలో సీటు దగ్గరే డబ్బులు పడే విధంగా ప్లాన్ చేశాం అని చెప్పుకొచ్చారు. ఎవరైన వచ్చి డబ్బులు ఇవ్వొచ్చు, లేదంటే స్టార్ హీరోల సినిమాలప్పుడు పేపర్స్ ఎలా ఎగురుతాయో అలా డబ్బులు కూడా ఎగరొచ్చు అని కామెంట్ చేశారు. నిర్మాత ఆఫర్ ప్రకటనతో థియేటర్లలో మనీ రెయిన్ అన్న క్యాంపెయిన్ వైరల్ అవుతోంది. థియేటర్లలో డబ్బులు పంచుతుంటే తొక్కిసలాట జరిగితే ఎవరిది బాధ్యత? లేదా ఒకరికి ఇచ్చిన డబ్బులు మరో వ్యక్తి లాక్కుంటే.. పరిస్థితి ఏంటి..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయిస్పష్టమైన ప్లానింగ్ లేకపోతే అవాంఛనీయ పరిణామాలు జరిగే ప్రమాదం ఉందన్న చర్చ మొదలైంది. గతంలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో స్టార్ హీరో అల్లు అర్జున్ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లాల్సి వచ్చింది. కాబట్టి వర్జిన్ బాయ్స్ టీమ్ ముందుగానే పూర్తి భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. వర్జిన్ బాయ్ చిత్ర విషయానికి వస్తే.. ఈ సినిమా యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా రూపొందించబడింది. డబుల్ మీనింగ్ డైలాగులు, బోల్డ్ కంటెంట్, ప్రేమ, కామెడీ, యూత్ థీమ్ మేళవింపుతో థియేటర్లలో సందడి చేసేందుకు రెడీగా ఉంది. 'బిగ్ బాస్' ఫేమ్ శ్రీహాన్ కామెడీ టైమింగ్ కూడా మరో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు.

# పవన్ కోసం వెనక్కి తగ్గిన బాలయ్య.. అఖండ 2తో ఎప్పుడు వస్తాడు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నందమూరి నటసింహం బాలయ్య.. ఇద్దరు ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటులే. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు రాజకీయాలలో యాక్టివ్‌గా ఉన్నారు. అయితే వీరి సినిమాలపై అభిమానులలో ఏ రేంజ్ ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నందమూరి బాలకృష్ణ నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ అఖండకి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న అఖండ 2 విడుదలపై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి.ఇంతకుముందు ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయాలనుకోగా, ఇప్పుడు వాయిదా వేసే ఆలోచనలో ఉన్నారు బాలయ్య.అందుకు కారణం అదే రోజున పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హై-ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఓజీ కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇద్దరు మాస్ హీరోల సినిమాల మధ్య బాక్సాఫీస్ క్లాష్ రావడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. పవన్ కళ్యాణ్ సినిమాపై ఉన్న హైప్, ఫ్యాన్స్‌లో నెలకొన్న క్రేజ్ దృష్టిలో పెట్టుకుని బాలయ్య తన అఖండ 2 రిలీజ్‌ను అక్టోబర్ 2 (దసరా సెలవులు)కి వాయిదా వేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఇద్దరూ హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ కలిగిన నేతలు, హీరోలు. వారి సినిమాల కోసం ప్రేక్షకులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని మరీ ఎదురు చూస్తుంటారు. అయితే పవన్ కళ్యాణ్ సినిమా కోసం బాలయ్య చేసిన త్యాగం పట్ల కొందరు నెటిజన్స్ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అయితే ఇప్పటివరకు అఖండ 2 రిలీజ్ డేట్ వాయిదాపై అధికారిక ప్రకటన విడుదల కాలేదు. అయితే ఇటీవల పరిస్థితులని బట్టి చూస్తే ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదనే అభిప్రాయం కలుగుతుంది. డైరెక్టర్ సుజీత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమా టీజర్, పోస్టర్లు భారీ బజ్ సృష్టించిన విషయం తెలిసిందే. ఇందులో పవన్ లుక్, యాక్షన్ ఎలిమెంట్స్‌పై ఫ్యాన్స్‌లో మంచి ఎగ్జైట్‌మెంట్ ఉంది. బాలయ్య ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద పూర్తి స్పేస్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే వెనక్కి తగ్గినట్లు టాక్ వినిపిస్తోం

# 51 మిలియన్ల ఫాలోవర్లతో నెం.1



బాలీవుడ్ ప్రముఖ గాయకుడు అర్జిత్ సింగ్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఇప్పటివరకు తన పాటలతో భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న ఈ సింగర్ తాజాగా మరో రికార్డు అందుకున్నాడు. ప్రముఖ మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన స్పాటిఫై (%రాజూశీఱటం%)లో 151 మిలియన్ల (15.1 కోట్లు) మంది ఫాలోవర్లను సాధించి ప్రపంచంలో అత్యధిక ఫాలోవర్లు కలిగిన తొలి సింగర్‌గా అర్జిత్ రికార్డును నెలకొలిపాడు.ఈ ఘనతతో అర్జిత్ సింగ్, ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులున్న కుల్లిన టైలర్ స్విఫ్ట్, ఎడ్ షీరన్ వంటి వారిని వెనక్కి నెట్టారు. టైలర్ స్విఫ్ట్‌కు 139.5 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, ఎడ్ షీరన్‌కు 121 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఈ విజయం భారతీయ సంగీతానికి ప్రపంచ స్థాయిలో దక్కిన అరుదైన గౌరవంగా విశ్లేషకులు భావిస్తున్నారు.'తుమ్ హి హో', 'కేసరియా', 'చన్నా మేరేయా', 'ఏ దిల్ హై ముష్కిల్' వంటి ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలతో అర్జిత్ సింగ్ శ్రోతల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. అర్జిత్ సింగ్ స్పాటిఫై గ్లోబల్ చార్ట్స్‌లో అగ్రస్థానంలో నిలవడం ఇది మూడోసారి. ఇది కేవలం ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా, భారతీయ సంగీతం ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని చూపుతుందని నిరూపించింది. ఈ జాబితాలో ఏఆర్ రెహమాన్(14వ స్థానంలో),

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861